TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

# తెలంగాణ శాసనసభ

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : పోలగోని రాజేష్

Published from Hyderabad, Rangareddy, Nalgonda, Mahabubnagar, Khammam | సంపుటి : 2 | సంచిక : 91 | పేజీలు : 8 | గురువారం 5 సెప్టెంబర్ 2024 | వెల : 4/-

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవం కలిగిన అభ్యర్థులు కావలెను..

తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక నెట్వర్క్ ఇంచార్జ్

పి.వెంకటేష్

9949360937,9100900931



# టార్గెట్ 2028

## ఆ దిశగా కమలం అడుగులు

- నాలుగున్నరేళ్ల తర్వాత అధికారంలోకి రావడమే టార్గెట్‌గా బీజేపీ పెద్దలు పావులు కదుపుతున్నట్లు ప్రచారం
- 2028 ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా పావులు
- పక్కాప్లాన్ ప్రకారం పకడ్బందీ వ్యూహరచన
- గత ఎన్నికల్లో బీసీ సీఎం నినాదంతో ఆయా వర్గాలకు దగ్గరయ్యేందుకు ప్రయత్నించిన బీజేపీ

హైదరాబాద్

నాలుగున్నరేళ్ల తర్వాత తెలంగాణలో అధికారంలోకి రావడమే టార్గెట్‌గా బీజేపీ పెద్దలు పావులు కదుపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. రాష్ట్రంలో బలమైన ప్రతిపక్షంగా ఎదిగి? 2028 ఎన్నికల్లో విజయం సాధించడమే టార్గెట్‌గా పావులు దుపుతున్నారు కలమం పార్టీ అగ్రనేతలు. పక్కాప్లాన్ ప్రకారం పకడ్బందీ వ్యూహరచన చేస్తున్నారు. సామాజిక సమీకరణలతో పార్టీని బలోపేతం చేయాలని భావిస్తున్న కమలనాథులు? తెరచాటుగా మంత్రాంగం నడుపుతూ ప్రత్యర్థులను దెబ్బతీయాలని వ్యూహం రచిస్తున్నట్లు చెబుతున్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో 8 చోట్ల గెలిచిన బీజేపీ.. పార్లమెంట్ ఎన్నికల్లో 8 స్థానాలను గెలుచుకుని 56 చోట్ల ప్రభావం చూపింది. ఇక వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి రెండు రెట్ల బలం పుంజుకుని అసెంబ్లీపై బీజేపీ జెండా ఎగరేయాలని భావిస్తోంది. ఇందుకోసం బీసీలు, ఎస్సీలకు - మిగతా3లో



## రాజీవ్ కంటే రాహుల్ గాంధే మెరుగైన వ్యూహకర్త

- రాహుల్‌కు కాబోయే ప్రధానికి ఉండాల్సిన లక్షణాలన్నీ ఉన్నాయి
- ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ అధ్యక్షుడు శామ్ పిట్రోడా
- కాంగ్రెస్ అగ్రనేత త్వరలో అమెరికాలో పర్యటించనున్న తెలిసిందే
- పర్యటనపై బీజేపీ చేసిన విమర్శలు పిట్రోడా విమర్శలు గుప్పించారు.
- రాహుల్ వ్యక్తిగత స్థాయిలో కాపిటల్ హిల్ వద్ద కొంతమంది వ్యక్తులతో మాట్లాడుతారు

# పవర్ లూం క్లస్టర్‌ను మంజూరు చేయండి

- యార్న్ డిపోను ఏర్పాటు చేయండి..
- సబ్సిడీని 80 శాతానికి పెంచండి
- పావులా వడ్డీకే రుణాలందించండి
- కేంద్ర టెక్స్ టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌ను కలిసిన బండి సంజయ్..



హైదరాబాద్

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సిరిసిల్లలో పవర్ లూం క్లస్టర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ను కోరారు. దీంతోపాటు నేషనల్ హ్యాండ్లూం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నేతన్నలు కొనుగోలు చేసేందుకు అవసరమైన ముడిసరుకు డిపో యార్న్ డిపో, ను ఏర్పాటు చేయాలని విజ&ఝప్తి చేశారు. అట్లాగే ముడిసరుకు ఖర్చుల కారణంగా నేతన్నలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్న - మిగతా3లో

## హైడ్రా పేరు చెప్పి లంచాలు వసూలు చేస్తే చర్యలు తప్పవు

- హైడ్రా పేరుతో డబ్బులు వసూలు చేస్తే సమాచారం ఇవ్వండి: ఏసీబీ
- పాత నోటీసులు చూపించి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు
- పలుచోట్ల బాధితులు ఫిర్యాదులు చేశారన్న ఏసీబీ
- డబ్బులు డిమాండ్ చేస్తే టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచన

## 'బుల్డోజర్' నడపాలంటే దమ్ముండాలి



- అల్లరి మూకలకు వత్తాసు పలికేవారు బుల్డోజర్ ముందు నిలవలేరు
- అఖిలేష్‌కు యూపీ సీఎం కౌంటర్
- బుల్డోజర్లకు మెదడు అవసరం లేదు, స్టీరింగ్ ఉంటే చాలు
- బుల్డోజర్‌ను హ్యాండిల్ చేసే ప్రతిఒక్కరికీ ఆ సామర్థ్యం, సత్తా ఉండదు
- బుల్డోజర్‌ను నిర్వహించాలంటే హృదయం, మనసు రెండూ అవసరమని స్పష్టం




## ఏపీ, తెలంగాణలకు సోనూసూద్ సాయం

- మంచినీరు, ఆహారం, మెడికల్ కిట్స్, తాత్కాలిక షెడ్స్ ఏర్పాటు చేసేందుకు కృషి
- తెలుగు రాష్ట్రాలు వరదలతో యుద్ధం చేస్తున్నాయని ఎక్స్ వేదికగా సోనూ సూద్ ట్వీట్
- తన చారిటీ ద్వారా నిధులు సమకూర్చే ప్రయత్నం

# సీఎం రేవంత్‌కు వ్యంగ్యం తప్ప.. పరిపాలన వ్యవహారం లేదు

- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పక్షాల మీద దాడులు, కక్ష సాధింపులకు పాల్పడుతుంది
- హామీల అమలు లేదు.. పరిపాలనపై పట్టింపులేదు
- అరచేతిలో వైకుంఠం చూపించి.. అధికారంలోకి రాగానే పాలనను కాంగ్రెస్ ఆగం చేస్తుంది
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



సిద్దిపేట

ముఖ్యమంత్రి రేవంత్ వద్ద వ్యంగం తప్ప పరిపాలన వ్యవహారం లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఊపిరి ఉన్నంతవరకు సిద్దిపేట అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. సిద్దిపేటను ఓర్వలేక ఇక్కడి అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారని.. అసెంబ్లీలో కొట్లాడి సిద్దిపేట అభివృద్ధిని కొనసాగిస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పక్షాల మీద దాడులు, కక్ష సాధింపులకు పాల్పడుతుందని.. హామీల అమలు లేదు.. పరిపాలనపై పట్టింపులేదని మండిపడ్డారు. అరచేతిలో వైకుంఠం చూపించి.. అధికారంలోకి రాగానే పాలనను కాంగ్రెస్ ఆగం చేస్తుందని విమర్శించారు. %ఆపదలో పార్టీ పక్షాన ఆదుకునేందుకు - మిగతా3లో



## తెలంగాణలో రేవంత్ రెడ్డి చేసేది కరెక్ట్

- హైడ్రాపై పవన్ కల్యాణ్ ప్రశంసలు
- హైడ్రా లాంటి వ్యవస్థ మంచిదే
- వరద రావడం లేదనే ఉద్దేశంతో తెలంగాణలోనే కాక ఏపీలో కూడా ఎంతో మంది పరివాహక ప్రాంతాలను ఆక్రమించి ఇళ్లు కట్టుకున్నారు
- ఎంతో మంది వ్యక్తులు ఎన్నో ఏళ్లుగా ఇలా ఆక్రమణలకు పాల్పడడం వల్లే ప్రస్తుతం వరదలు వస్తున్నాయి

# 'బుల్డోజర్' నడపాలంటే దమ్ముండాలి

**లక్నో:** ఉత్తరప్రదేశ్‌లో బుల్డోజర్ల వివాదం ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. తొలుత ఈ మాటల యుద్ధానికి అఖిలేష్ తెరతీయగా, దేనికైనా దమ్ముండాలంటూ యోగి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.

**అఖిలేష్ వెర్సస్ యోగి**

సమాజ్ వాదీ పార్టీ 2017లో అధికారంలోకి వస్తే అన్ని బుల్డోజర్లను గోరఖ్‌పూర్ వైపు నడిపిస్తామని అఖిలేష్ యాదవ్ మంగళవారంనాడు జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో వ్యాఖ్యానించారు. యోగి ఆదిత్యనాథ్ సొంత నియోజకవర్గం గోరఖ్‌పూర్ కావడంతో ఈ వ్యాఖ్యలు సంచలనమయ్యాయి. అఖిలేష్ హెచ్చరికలను యోగి ఆదిత్యనాథ్ బుధవారంనాడు జరిగిన ఒక కార్యక్రమంలో తిప్పికొట్టారు. బుల్డోజర్ నడపడానికి ధైర్యం, తెలివితేటలు, దృఢ సంకల్పం ఉండాలని, ఆ లక్షణాలేవీ యాదవ్‌లో లేవని అన్నారు. "అందరి చేతులు బుల్డోజర్ నడపడానికి పనికి రావు. దానికి ధైర్యం, తెలివితేటలు (దిల్, దిమాగ్) ఉండాలి. సమర్థత, దృఢ సంకల్పం ఉన్నవాళ్లే బుల్డోజర్ నడపగలరు. అల్లర్లు సృష్టించేవారి ముందు మోకరిల్లేవారు బుల్డోజర్ ముందు నిలవలేరు" అని కౌంటర్ ఇచ్చారు.

**సుల్తాన్ కావాలనుకుంటున్న టిప్పు**

అఖిలేష్ యాదవ్‌ను 'టిప్పు' అనే నిక్‌నేమ్‌తో యోగి సంబోధిస్తూ, టిప్పు ఇప్పుడు సుల్తాన్ కావాలని ప్రయత్నిస్తున్నారంటూ చురకలు వేశారు. 2017లో బీజేపీ అధికారంలోకి రాకముందు యూపీలో 'ఆటవికపాలన' ఉండేదన్నారు. అఖిలేష్ యాదవ్, ఆయన అంకుల్ శివపాల్ యాదవ్‌లు బలవంతపు వసూళ్లు చేసేవారని, ఏరియాలు పంచుకుని మనీ లూటీలకు పోటీ పడేవారని ఎద్దేవా చేశారు.





బుల్డోజర్ స్టీరింగ్‌ను యూపీ ప్రజలు మార్చేస్తారని యోగిపై విరుచుకుపడ్డారు. అయితే అఖిలేష్ వ్యాఖ్యలకు యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్ దీటుగా బదులిచ్చారు. బుల్డోజర్‌ను హ్యాండిల్ చేసే ప్రతిఒక్కరికీ ఆ సామర్థ్యం, సత్తా ఉండవని వ్యాఖ్యానించారు. బుల్డోజర్‌ను నిర్వహించాలంటే హృదయం, మనసు రెండూ అవసరమని స్పష్టం చేశారు. దమ్ము, అంకితభావం కలిగిన వారే ఇలాంటి టాస్క్‌లను నెగ్గకురాగలరని పేర్కొన్నారు.

ఇవాళ వీరు సరికొత్త రూపంలో ప్రజలను తప్పుదారిపట్టించేందుకు వస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరి చేతులు బుల్డోజర్‌కు ఫిట్ కావని చెప్పుకొచ్చారు. అల్లరి మూకల ముందు సాగిలపడే వారు బుల్డోజర్ ముందు నిలవలేరని ఎద్దేవా చేశారు. సుల్తాన్ కావాలనే వారి కలలు ఫలించబోవని అఖిలేష్ పేరును పరోక్షంగా ప్రస్తావిస్తూ యోగి పేర్కొన్నారు. ఎస్పీ హయాంలో అఖిలేష్ యాదవ్, శివపాల్ యాదవ్ దోపిడీ యదేచ్ఛగా సాగిందని ఆరోపించారు. వాటాల కోసం ఊర్లను పంచుకున్నారని, మనుషులను తినే తోడేళ్ల వలే 2017కు ముందు పాలన సాగిందని యోగి ఆదిత్యానాథ్ దుయ్యబట్టారు.

# వయనాడ్ బాధితులకు నెల జీతాన్ని విరాళంగా ఇచ్చిన రాహుల్ గాంధీ

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పెద్ద మనసు చాటుకున్నారు. ఇటీవలే కుంభవృష్టితో తీవ్రంగా దెబ్బతిన్న కేరళలోని వయనాడ్ కోసం విరాళం ప్రకటించారు. తన ఒక నెల జీతం రూ.2.3 లక్షలు విరాళంగా ఇస్తున్నట్లు వెల్లడించారు. వయనాడ్‌లో పునరావాసం కోసం కార్యక్రమాలు చేపడుతున్న కేరళప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి (కేపీసీసీ) ఈ సాయాన్ని అందజేశారు. "వయనాడ్‌లోని మా సోదర, సోదరీమణులు వినాశకరమైన విషాదాన్ని చవిచూశారు. వారు ఎదుర్కొన్న ఈ నష్టాల నుంచి కోలుకునేందుకు మన మద్దతు అవసరం. అందుకే బాధితుల సహాయార్థం, పునరావాస ప్రయత్నాలకు నా వంతు సాయంగా నెల మొత్తం జీతాన్ని విరాళంగా ఇచ్చాను' అని రాహుల్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ తమకు తోచిన సాయాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. కాగా, ప్రకృతి విపత్తులో సర్వం కోల్పోయిన బాధితుల కోసం ఆ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ విరాళాలు సేకరిస్తున్న విషయం తెలిసిందే. విరాళాల సేకరణ కోసం ప్రత్యేకంగా 'స్టాండ్ విత్ వయనాడ్ - ఐఎన్‌సీ' అనే యాప్‌ను రూపొందించింది. వయనాడ్‌లో పునరావాస పనులకు సంబంధించిన పురోగతిని కాంగ్రెస్ ఎంపీ కే సుధాకరన్ స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు కేపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎం లిజు తెలిపారు. కాగా, జూలై నెల చివర్లో భారీ వర్షాలు వయనాడ్‌ను అతలాకుతలం చేసిన విషయం తెలిసిందే. ఈ వర్షాలకు మెరుపు వరదలు సంభవించాయి. దీంతో వయనాడ్‌లో కొండచరియలు





విరిగిపడ్డాయి. ఈ ప్రకృతి విపత్తులో గ్రామాలకు గ్రామాలే తుడిచిపెట్టుకుపోయాయి. ఈ విలయంలో సుమారు 400 మంది వరకూ ప్రాణాలు కోల్పోయినట్లు అంచనా. రోడ్లు, కమ్యూనికేషన్ వ్యవస్థ అన్నీ తీవ్రంగా దెబ్బతిన్నాయి. దీంతో ఆ ప్రాంతాన్ని పునర్నిర్మించేందుకు కేరళ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో కేరళ సర్కార్‌కు పలువురు ఆపన్న హస్తం అందిస్తున్నారు. ఇక వయనాడ్‌లో బాధితులకు కాంగ్రెస్ పార్టీ కూడా 100 ఇళ్లు నిర్మించాలని తలపెట్టింది. ఇందుకోసం పార్టీ విరాళాలు సేకరిస్తోంది. దీనికి రాహుల్ కూడా తన వంతు సాయం అందించారు.

# లివింగ్ రిలేషన్ షిప్... గర్భం వస్తే నాకు సంబంధం లేదు


**నెట్టింట్లో వైరల్ అవుతున్న కండిషన్స్**

**ముంబై :** పెళ్లి పేరుతో తనను మోసం చేయడమే కాకుండా.. పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడంటూ ఓ ప్రభుత్వ ఉద్యోగిపై యువతి కేసు పెట్టింది. దీంతో ఈ కేసులో అరెస్ట్ నుంచి తప్పించుకోవడానికి ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నాలు ప్రారంభించిన నిందితుడు.. అందుకు లాయర్‌ను సంప్రదించాడు. తాను ఆమెను మోసం చేయలేదని, ఇద్దరం లివ్ ఇన్ రిలేషన్‌షిప్‌లో ఉన్నామని వివరించాడు. అంతేకాదు, సహజీవనం కోసం తమ మధ్య కుదిరిన ఒప్పందం బయటపెట్టిన అతడు... అందులోని ఒక కండిషన్ ప్రకారం తనపై కేసు చెల్లదని పేర్కొనడం గమనార్హం. కానీ, ఆ ఒప్పంద పత్రంపై తాను సంతకం చేయలేదని, అది ఫోర్జరీ చేశాడని సదరు యువతి వాదిస్తోంది. దీంతో నిజానిజాలను నిగ్గుతేల్చేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. ఈ ఘటన దేశ ఆర్థిక రాజధాని నగరం ముంబయిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. వయోధికులకు సంరక్షకురాలిగా పనిచేస్తోన్న 29 ఏళ్ల యువతి..ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తోన్న 46 ఏళ్ల వ్యక్తితో సహజీవనంలో ఉంది. తనను పెళ్లి చేసుకుంటానని అతడు మోసం చేశాడని, పలుమార్లు అత్యాచారం చేశాడంటూ ఆమె ఇటీవల పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో అతడిపై అత్యాచారం, మోసం తదితర సెక్షన్ల కింద కేసు నమోదయ్యింది. అయితే, నిందితుడు తమ మధ్య కుదిరిన ఒప్పంద పత్రాన్ని బయటపెట్టాడు. అంతేకాదు, తన తరఫున లాయర్‌ను కూడా పెట్టుకున్నాడు. ఇద్దరూ ఓ అవగాహనకు వచ్చిన ఒప్పందం కుదుర్చుకున్నారు కాబట్టి ఈ కేసు



కుట్రపూరితమని అతడి తరఫున లాయర్ వాదించారు. కానీ, ఆ సంతకం తనది కాదని ఆ యువతి వాదించడం గమనార్హం. లివ్ ఇన్ రిలేషన్‌షిప్‌లో కుదుర్చుకున్న ఈ ఒప్పందంలో ఏడు కండిషన్లు పెట్టుకున్నారు. ఆ అగ్రిమెంట్ నిబంధన ప్రకారం.. 2024 ఆగస్టు 1 నుంచి 2025 జూన్ 30 వరకు కలిసుండాలని నిర్ణయించుకున్నారు. అలాగే, రిలేషన్‌లో ఉన్నప్పుడు పరస్పరం లైంగిక వేధింపుల ఆరోపణలు చేయడం, కేసులు పెట్టుకోవడం చేయరాదు. మూడో పాయింట్‌గా సహజీవనంలో భాగంగా అతడి ఇంట్లోనే ఆమె ఉండాలి. భాగస్వాముల్లో అవతలి వ్యక్తి వైఖరి నచ్చకపోతే నెల రోజులు ముందు నోటీసు పీరియడ్ ఇచ్చి తర్వాత విడిపోవచ్చు. ఒకవేళ, ఆమె గర్భం దాల్చితే అందుకు తాను బాధ్యుడు కాదని మరో పాయింట్లో రాసుకున్నారు. అలాగే, ఇరువురి తరఫు బంధువుల రాకపోకలపై ఆంక్షలు, మానసిక ప్రశాంతత భంగం వాటిల్లకుండా చూసుకోవడం వంటివి అగ్రిమెంట్‌లో చేర్చారు. దీని నోటరీ కూడా చేయించడం గమనార్హం. ప్రస్తుతం ఈ అగ్రిమెంట్‌పై నెట్టింట చర్చ మొదలైంది. ఈ కేసులో నిందితుడికి ట్రయల్ కోర్టు ముందస్తు బెయిల్‌ను మంజూరు చేసింది. అలాగే, ఒప్పందంలోని వాస్తవాలను నిర్ధారించాలని, బాధితురాలు ఆరోపిస్తున్నట్టు ఆమె సంతకమేనా? కాదా? అనేది తేల్చాలని పోలీసీ?లకు ఆదేశాలు జారీచేసింది. విచారణ పూర్తిచేసిన తర్వాత పూర్తిస్థాయి నివేదికను అందజేయాలని న్యాయమూర్తి స్పష్టం చేశారు. అంత వరకు నిందితుడిపై ఎటువంటి చర్యలు తీసుకోరాదని తెలిపారు.

## రాజీవ్ కంటే రాహుల్ గాంధే మెరుగైన వ్యూహకర్త




లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తన తండ్రి రాజీవ్ గాంధీ కంటే మెరుగైన వ్యూహకర్త అని.. ఆలోచనాపరుడని ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ అధ్యక్షుడు శామ్ పిట్రోడా అన్నారు. రాహుల్‌కు కాబోయే ప్రధానికి ఉండాల్సిన లక్షణాలన్నీ ఉన్నాయన్నారు. కాంగ్రెస్ అగ్రనేత త్వరలో అమెరికాలో పర్యటించనున్న తెలిసిందే. పర్యటనపై బీజేపీ చేసిన విమర్శలు పిట్రోడా విమర్శలు గుప్పించారు. రాహుల్ వ్యక్తిగత స్థాయిలో కాపిటల్ హిల్ వద్ద కొంతమంది వ్యక్తులతో మాట్లాడుతారని.. జార్జ్‌టౌన్ విశ్వవిద్యాలయంలోనూ విద్యార్థులను కలుస్తారన్నారు. రాజీవ్ గాంధీ, పీవీ నరసింహరావు, మన్మోహన్ సింగ్, పీవీ సింగ్, చంద్రశేఖర్, హెచ్‌పీ దేవెగౌడ వంటి పలువురు ప్రధానులతో తాను కలిసి పని చేశానన్న ఆయన.. రాహుల్, రాజీవ్ మధ్య వ్యత్యాసం గురించి చెబుతూ.. రాహుల్ మేధావి, ఆలోచనాపరుడని చెప్పారు. రాజీవ్ కొంచెం ఎక్కువగా పని చేసేవాడన్నారు. ఇద్దరి డీఎన్ఏ ఒకటేనని.. ఆందోళనలు ఒకటేనన్నారు. రాహుల్ మెరుగైన భారత్‌ను నిర్మించాలని భావిస్తున్నాడని.. అతనికి వ్యక్తిగత అవసరాలు కూడా ఏమీ లేవన్నారు. రాజీవ్ కంటే రాహుల్ మంచి వ్యూహకర్త అని పేర్కొన్నారు. వారికి వేర్వేరు సమయాలు, విభిన్న సాధనాలు, విభిన్న అనుభవాలు ఉన్నాయని.. రాహుల్ జీవితంలో రెండు భారీ ఎదురుదెబ్బలను ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. మొదటి అమ్మమ్మ మరణం, రెండోది ఆయన తండ్రి మరణమన్నారు. రాహుల్ ఇమేజ్ పెరుగుతోందని.. భారత్ జోడో యాత్ర ఎంతో ఉపకరించిందన్నారు. ఆయన పరువు తీసేందుకు లక్షల డాలర్లు వెచ్చించారని విమర్శించారు. రాహుల్ గాంధీకి చాలాకాలం పోరాడుతున్నారని.. మరొకరయితే బ్రతికేవారు కాదన్నారు. ప్రజలకు ఎప్పుడూ అబద్ధాలు చెప్పలేరన్నారు. రాహుల్ ప్రధాని పదవికి సమర్థుడని తాను భావిస్తున్నానని.. నాగరికత తెలిసిన వ్యక్తి అని.. కాబోయే ప్రధానికి ఉండాల్సిన అన్ని లక్షణాలు ఉన్నాయన్నారు.

## ఏపీ, తెలంగాణలకు సోనూసూద్ సాయం



భారీ వర్షాలు, వరదలతో ఉభయ తెలుగు రాష్ట్రాలు అతలాకుతలమయ్యాయి. వరదల కారణంగా భారీ ఆర్థిక నష్టం సంభవించింది. ఎంతోమంది వరదల్లో చిక్కుకుపోయారు. వరదల్లో చిక్కుకున్న వారిని కాపాడటం కోసం, వారికి నిత్యావసరాలు అందించేందుకు ప్రముఖులు పెద్ద ఎత్తున విరాళాలు ప్రకటిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రముఖ నటుడు సోనూసూద్ తెలుగు రాష్ట్రాలకు సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. మంచినీరు, ఆహారం, మెడికల్ కిట్స్ అందివ్వడంతో పాటు తాత్కాలిక షెడ్స్ ఏర్పాటు చేసేందుకు తన బృందం కృషి చేస్తుందన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన ట్వీట్ చేశారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు వర్షాలు, వరదలతో యుద్ధం చేస్తున్నాయని, ఇలాంటి అవసరమైన సమయంలో వారికి అండగా ఉంటామని సోనూసూద్ పేర్కొన్నారు. ప్రజలు తమ తమ సహాయ అభ్యర్థనలను పంపించేందుకు సోనూసూద్‌కు చెందిన చారిటీ ఫౌండేషన్ ఈ-మెయిల్‌ను ఇచ్చారు. తద్వారా ఆయన సహాయం చేయడంతో పాటు తన చారిటీ ద్వారా వనరులను సమకూర్చే ప్రయత్నం చేస్తున్నారు.

## పార్టీ ఫిరాయించే ఎమ్మెల్యేలకు పెన్షన్ కట్.. సర్కార్ సంచలన నిర్ణయం



**సిమ్లా:** పార్టీ ఫిరాయింపులపై హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీ ఫిరాయింపులకు పాల్పడే ఎమ్మెల్యేలకు పెన్షన్ సదుపాయాన్ని నిలిపి వేయనుంది. ఫిరాయింపు నిరోధక చట్టం కింద అనర్హత వేటు పడిన ఎమ్మెల్యేలకు ఈ నిబంధన వర్తిస్తుంది. ఇందుకు సంబంధించిన బిల్లుపై చర్చ అనంతరం రాష్ట్ర అసెంబ్లీ బుధవారంనాడు ఆమోదించింది. హిమచల్ ప్రదేశ్ శాసనసభ (సభ్యుల పెన్షన్లు, అలవెన్సులు) సవరణ బిల్లు-2024ను హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఫిరాయింపు నిరోధక చట్టం కింద ఏదైనా ఒక సమయంలో అనర్హత వేటు పడిన ఎమ్మెల్యేలకు ఇక నుంచి పెన్షన్ పొందే వీలుండదని బిల్లులో పేర్కొన్నారు. ఈ బిల్లును మూజువాణి ఓటుతో సభ ఆమోదించింది. అనంతరం సీఎం మాట్లాడుతూ, కొందరు (ఎమ్మెల్యేలు) రాజకీయ ప్రయోజనాల కోసం అవినీతి పద్ధతులకు పాల్పడుతుంటారనీ, ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేయడానికి ఈ బిల్లు చాలా అవసరమని చెప్పారు. హిమాచల్ ప్రభుత్వం మూజువాణి ఓటుతో బిల్లును ఆమోదించినట్టు తెలిపారు. దీనికి ముందు ఫిబ్రవరి 29న ఫిరాయింపు నిరోధక చట్టం కింద ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై స్పీకర్ కుల్దీప్ సింగ్ పఠానియా అనర్హత వేటు వేశారు. ఈ ఆరుగురు ఎమ్మెల్యేలు రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీకి క్రాస్ ఓటింగ్ చేశారు. వీరిపై స్పీకర్ అనర్హత వేటు వేయడంతో అధికార కాంగ్రెస్ ఎమ్మెల్యేల బలం 34కు పడిపోయింది. అయితే ఆ తర్వాత విధానసభ ఉప ఎన్నికల్లో తిరిగి 40 స్థానాలకు కాంగ్రెస్ చేరుకుంది. విపక్ష బీజేపీకి అసెంబ్లీలో 28 మంది ఎమ్మెల్యేల బలం ఉంది.

## సింగపూర్‌లో మోదీకి ఘన స్వాగతం.. ఢోలు వాయించిన ప్రధాని

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటన కొనసాగుతోంది. ఇవాళ బ్రూనై పర్యటనను ముగించుకొని సింగపూర్ వెళ్లారు. మధ్యాహ్నం సమయంలో సింగపూర్ ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండ్ అయ్యారు. ఈ సందర్భంగా మోదీకి ఘన స్వాగతం లభించింది. ప్రవాస భారతీయులు మోదీకి గ్రాండ్ వెల్‌కమ్ పలికారు. మోదీకి ఓ మహిళ రాఖీ కూడా కట్టింది. ఈ సందర్భంగా అక్కడ బస చేస్తున్న హోటల్ వద్ద మోదీ ఢోలు వాయించారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. మోదీ బ్రూనై, సింగపూర్ పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. రెండు రోజుల ద్వైపాక్షిక పర్యటనలో భాగంగా మంగళవారం బ్రూనై వెళ్లారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధానికి 40 ఏళ్లయిన సందర్భంగా మోదీ ఈ పర్యటన చేపట్టిన వదిషయం తెలిసిందే. ద్వైపాక్షిక పర్యటన నిమిత్తం భారత ప్రధాని బ్రూనై వెళ్లడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ సందర్భంగా బ్రూనై రాజు హాజీ హసనల్ బోల్కియాను మోదీ భేటీ అయ్యారు. ఈ పర్యటనలో ఇరు దేశాల మధ్య పలు కీలక ఒప్పందాలు జరిగినట్లు భారత విదేశాంగ శాఖ అధికారులు వెల్లడించారు. రెండు దేశాల మధ్య త్వరలోనే నేరుగా విమాన సర్వీసులను ప్రారంభించేందుకు అంగీకారం కుదిరినట్లు తెలిపారు. ఈ ఏడాది చివరి నాటికి చెన్నై నుంచి బ్రూనై రాజధానికి విమాన సర్వీసులు ప్రారంభించేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు పేర్కొన్నారు.

# సీఎం రేవంత్‌కు వ్యంగ్యం తప్ప.. పరిపాలన వ్యవహారం లేదు



-మొదటిపేజీ తరువాయి

వెళ్తే ఎమ్మెల్యేలపై కాంగ్రెస్ పార్టీ దాడులకు పాల్పడిందని ఆరోపించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని.. పాలు, నీళ్లు ప్రజలే తేలుస్తారన్నారు. రైతు రుణమాఫీ సగం చేసి చేతి ముదుచుకున్నాడని.. వానాకాలం ఐపోతున్నా రైతుబంధు లేదన్నారు. అవ్వాతాతలకు, వికలాంగులకు పెన్షన్ ఇవ్వక కాంగ్రెస్ ప్రభుత్వం ఆగం చేస్తుందని మండిపడ్డారు. ప్రజలు కష్టాల్లో, ఆపదల్లో ప్రైవేట్ హాస్పిటల్లో ఖరీదైన వైద్యం పొందితే కొంత మొత్తాన్ని ఉడతాభక్తిగా సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం చేసేవాళ్లమని.. ఇందుకు తమ వంతు కృషి చేసిన స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులకు అభినందనలు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో, కేసీఆర్ నాయకత్వంలో సిద్దిపేటను తెలంగాణాలోనే బెస్ట్ నియోజకవర్గంగా అందరి సహకారంతో అభివృద్ధి చేసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 9నెలల కాలంలో అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని.. కేసీఆర్ ఆశీర్వాదంతో రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా సిద్దిపేట తీర్చిదిద్దుకున్నామన్నారు. పదేళ్లలో సిద్దిపేట రూపురేఖలు మార్చుకున్నామని.. సిద్దిపేటలో అనేక విద్యాలయాలు తెచ్చుకున్నామని.. సిద్దిపేటకు మెడికల్ కాలేజ్, మహిళా డిగ్రీ కళాశాల, వెటర్నరీ కాలేజీలను సాధించుకున్నామన్నారు. సిద్దిపేటలో విద్యార్థులకు అన్ని రకాల చదువులు అందాలనే ఉద్దేశంతో సిద్దిపేటకు అనేక విద్యాలయాలు తెచ్చామన్నారు. ఇందులో సగం నిర్మాణం పూర్తయిన వెటర్నరీ కాలేజీని కాంగ్రెస్ ప్రభుత్వం కొడంగల్‌కు తరలించుకుపోయిందని ధ్వజమెత్తారు. కొడంగల్‌కు అవసరమైతే కొత్త కాలేజీని నిర్మించుకోవాలని.. సిద్దిపేటకు అన్యాయం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రూ.150కోట్లతో నిర్మిస్తున్న వెటర్నరీ కాలేజీని గద్దలా తన్నుకుపోతున్న సీఎం రేవంత్ రెడ్డి తీరును ప్రజలు గమనించాలని కోరుతున్నానన్నారు. 9 నెలలు అయింది కోమటి చెరువు దగ్గర శిల్పారామం పనులు ఆగిపోయాయని.. పనులు కాకుండా అడ్డుకుంటున్నారన్నారు. అసెంబ్లీలో కొట్లాడి సిద్దిపేటకు రావాల్సిన పనులను హక్కుగా తీసుకొని వస్తానని.. తన ఊపిరి ఉన్నంతవరకు సిద్దిపేట అభివృద్ధి కోసం కృషి చేస్తానని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

# హైడ్రా పేరు చెప్పి లంచాలు వసూలు చేస్తే చర్యలు తప్పవు

**హైదరాబాద్ :** హైడ్రా అధికారులమని చెప్పి ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) తెలిపింది. చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న ఆక్రమణలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. గత కొన్నిరోజులుగా హైడ్రా కూల్చివేతలు చేపడుతోంది. ఇదే సమయంలో పాత నోటీసులను చూపించి కొంతమంది తాము హైడ్రా అధికారులమని చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. హైడ్రా పేరు చెప్పి లంచాలు వసూలు చేస్తే చర్యలు తప్పవన్న ఏసీబీ డీజీ హెచ్చరించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... హైడ్రా పేరుతో కొందరు ప్రైవేటు , ప్రభుత్వ అధికారులు పాత నోటీసులు ఇస్తున్నారన్నారు. ఫిర్యాదులను సాకుగా చూపి ప్రజల నుంచి లంచాలు డిమాండ్ చేస్తుట్లు తమ నోటీసుకి వచ్చిందన్నారు. డబ్బులు డిమాండ్ చేసిన హైడ్రా పేరును చూపిస్తే ఏసీబీకి ఫిర్యాదు చేయాలన్నారు. అలాంటి వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకోవడానికి వెంటనే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064ను సంప్రదించాలన్నారు. అటువంటి ఇన్‌ఫార్మర్ల పేర్లు గోప్యంగా, సురక్షితంగా ఉంచబడతాయని ఏసీబీ డీజీ పేర్కొన్నారు.

వీటిపై ఏసీబీ స్పందించింది. కొందరు ప్రయివేటు వ్యక్తులు, ప్రభుత్వ అధికారులు హైడ్రా పేరుతో వసూళ్లకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, హైడ్రా అధికారులమని పాత నోటీసులు చూపించి డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు గుర్తించామని ఏసీబీ తెలిపింది.

ఇలాంటి ఘటనలపై పలుచోట్ల బాధితులు కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని పేర్కొంది. తమ దృష్టికి తీసుకువచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపింది.

**హైడ్రా పేరుతో బ్లాక్ మెయిల్...**

హైడ్రా పేరుతో బ్లాక్ మెయిల్‌కు పాల్పడుతున్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎమ్‌సీఓఆర్ ప్రాజెక్ట్స్ ఎల్ఎల్‌పీని నిర్మిస్తున్న బిల్డర్‌కు హైడ్రా పేరిట బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తి పై పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. హైడ్రా పేరిట బెదిరింపులకు పాల్పడుతున్న డాక్టర్ బండ్ల విప్లవ సిన్హా అనే వ్యక్తి పై బిల్డర్లు వాడల రాజేంద్రనాథ్, మంజునాథ్ రెడ్డి పిర్యాదు చేశారు. సోషల్ యాక్టివిస్ట్ , సోషల్ వర్కర్ అని బోర్డు పెట్టుకొని నిర్మాణం పనులు చూడడానికి వస్తున్న కస్టమర్లకు అసత్య ప్రచారం చేశాడు సదరు వ్యక్తి. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో దగ్గరి పరిచయం అని చెప్పి కలిసి దిగిన ఫోటోలు చూపి విప్లవ సిన్హా అనే వ్యక్తి వాట్సాప్ కాల్ చేసి బెదిరింపులు పాల్పడుతున్నట్లు బిల్డర్లు తెలిపారు.

పిస్తా హౌస్ వద్ద కలుద్దామని చెప్పి అక్కడికి పిలిచి హైడ్రా రంగనాథ్‌తో కలిసి దిగిన ఫోటోలు చూపిస్తూ, రంగనాథ్ తనకు బాగా దగ్గరని అమీన్పూర్‌లో ఎలాంటి విషయమైనా తననే అడుగుతారని బెదిరింపులకు పాల్పడ్డాడని బిల్డర్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. "మీ నిర్మాణం జోలికి రావద్దు అంటే తనకు 20 లక్షల రూపాయలు ఇవ్వాలి. లేదంటే హైడ్రా నందు ఫిర్యాదు చేస్తా, ప్రతిరోజు వార్తా పత్రికల్లో మీ నిర్మాణం గురించి తప్పుగా రాయిస్తా" అంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. బిల్డర్ల ఫిర్యాదుతో సదరు వ్యక్తిపై అమీన్‌పూర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

# టార్గెట్ 2028

-మొదటిపేజీ తరువాయి

దగ్గరవ్వాలని పావులు కదుపుతున్నట్లు చెబుతున్నారు. గత ఎన్నికల్లో బీసీ సీఎం నినాదంతో ఆయా వర్గాలకు దగ్గరయ్యేందుకు ప్రయత్నించిన బీజేపీ? లోక్‌సభ ఎన్నికల నాటికి ఎస్సీ వర్గీకరణపై స్పష్టమైన విధానం తీసుకుని ఎంఆర్‌పీఎస్ మద్దతు పొందింది. దీంతో మెజార్టీ నియోజకవర్గాల్లో బీజేపీకి మేలు జరిగిందని విశ్లేషణలు ఉన్నాయి.ఈ పరిస్థితుల్లో ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణను బీజేపీలో చేర్చుకోవాలనేది ఆ పార్టీ వ్యూహంగా కనిపిస్తోంది. ఇప్పటికే బీజేపీ పట్ల సానుకూలంగా ఉన్న మంద కృష్ణమాదిగ బీజేపీలోకి వస్తారా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది. తాను రాజకీయ పార్టీలకు దూరమని మంద కృష్ణమాదిగ చెబుతున్నా, ఆయనను ఎలాగైనా ఒప్పించాలనేది కమలనాథుల ఆలోచనగా కనిపిస్తోందం టున్నారు. ఇక ఇదే సమయంలో బీసీ నేత ఆర్.కృష్ణయ్యపైనా బీజేపీ ఫోకస్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది.ప్రస్తుతం ఏపీ నుంచి వైసీపీ రాజ్యసభ సభ్యుడిగా వ్యవహరిస్తున్న ఆర్.కృష్ణయ్య? ఆ పార్టీని వీడతారని ప్రచారం జరుగుతోంది. వైసీపీకి 11 మంది ఎంపీలు ఉండగా, ఇప్పటికే ఇద్దరు రాజీనామా చేశారు. ఇక మిగిలిన వారిలో ఎక్కువ మంది బీజేపీలో చేరనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ సమయంలో ఆర్.కృష్ణయ్యను తెలంగాణ బీజేపీ అక్కున చేర్చుకునేలా పావులు కదుపుతున్నట్లు చెబుతున్నారు. బీసీ సంఘాల నేతగా కృష్ణయ్యకు తెలంగాణలో గుర్తింపు ఉంది. గతంలో ఎల్‌బీ నగర్ శాసనసభ్యుడిగానూ ఆయన పనిచేశారు. ఇప్పటికే బీసీ ముఖ్యమంత్రి నినాదం తీసుకున్న బీజేపీ.. బీసీ వర్గాల నేతను ఆకర్షించడం ద్వారా? వచ్చే ఎన్నికల నాటికి బీసీ ఓటర్లను పోలరైజ్ చేసేలా అడుగులు వేస్తోందని చెబుతున్నారు.వైసీపీ ఎంపీలతోపాటు కృష్ణయ్య బీజేపీలో చేరతారా? లేక సెపరేట్‌గా తెలంగాణ బీజేపీతో కలిసి అడుగులేస్తారా? అన్నది చూడాల్సి వుందంటున్నారు. వైసీపీ ఎంపీల పార్టీ ఫిరాయింపులపై ఒకరిద్దరు ఖండించినా, ఆర్.కృష్ణయ్య మాత్రం ఇప్పటివరకు తన స్పందన తెలియజేయలేదు. ఈ పరిస్థితుల్లో ఆర్.కృష్ణయ్య రాజకీయ అడుగులపై ఆసక్తికర చర్చ జరుగుతోంది.మొత్తానికి ఎంఆర్‌పీఎస్ నేత కృష్ణ మాదిగ, బీసీ నేత ఆర్.కృష్ణయ్య ద్వారా మిషన్ 2028 కంప్లీట్ చేయాలనే బీజేపీ వ్యూహమే పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్ అవుతోంది. తెలంగాణలో బీసీ జనాభా ఎక్కువ.. అదే సమయంలో ఎస్సీల్లో మాదిగల ఓట్లు అధికం.. దీంతో ఈ రెండు వర్గాలు తమతో కలిసి నడిస్తే అధికారం కైవసం చేసుకోవడం పెద్ద కష్టమేమీ కానదేది కమలనాథుల వ్యూహం. అనుకున్న విధంగా అంతా పక్కాగా జరుగుతుందా? లేదా? అనేదే ఇప్పుడు ప్రధాన చర్చనీయాంశం? ఇప్పటికే తన రాజకీయ ప్రవేశంపై మంద కృష్ణమాదిగ స్పష్టమైన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇక ఆర్.కృష్ణయ్య స్పందన ఎలా ఉండబోతోందనేది ఆసక్తికరంగా మారింది.

# హైదరాబాద్‌కు సెప్టెంబర్ టెన్షన్

**హైదరాబాద్ :** తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరపిలేని వర్షాలతో జనజీవనం అస్తవ్యస్థమవుతోంది. ఇప్పటికే చాలా ప్రాంతాలు జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాలన్ని మునిగిపోయి.. ఇళ్లల్లోకి నీరు వచ్చేశాయి. ఇక.. హైదరాబాద్ నగరంలోని చాలా ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి. అయితే.. ఈరోజు నుంచి సెప్టెంబర్ నెల మొదలవుతున్న నేపథ్యంలో.. హైదరాబాద్ ప్రజలు గజగజా వణికిపోతున్నారు. ప్రతి ఏడాది సెప్టెంబర్ మాసం వచ్చిందంటే చాలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకులు వెల్లదీస్తున్న నగరవాసులకు.. ఈసారి కూడా అదే భయం వెంటాడుతోంది. ఇప్పటివరకు కేవలం వరుణుడి భయమే ఉన్న నగరవాసులకు.. సెప్టెంబర్ సెంటిమెంట్ కూడా తోడవటంతో.. ఎప్పుడు ఏం జరుగుతుందోనని.. వణికిపోతున్నాయి. దానికి కారణం.. గతంలో వాళ్లు చూసిన భీకర పరిస్థితులే.హైదరాబాద్‌లో వచ్చిన ఉపద్రవాలు చాలా వరకు సెప్టెంబర్‌లోనే వస్తుండటం.. నగరవాసుల్లో భయానికి కారణవుతున్నాయి. 1908వ సంవత్సరంలో భాగ్యనగరంలో ఉన్న మూసీ నది మహోగ్రరూపం దాల్చడంతో.. నగరంలోని సగభాగం తుడిచిపెట్టుకుపోవటం ఇప్పటికీ నగరవాసులను భయపెడుతూనే ఉంటుంది. ఆ వరదలు కూడా సెప్టెంబర్ నెలలోనే రావటం గమనార్హం. ఈ క్రమంలోనే.. 2000, 2016 సంవత్సరాల్లోనూ సెంప్టెంబర్ నెలలో కుండపోత వర్షాలు హైదరాబాద్ నగరాన్ని అతలాకుతలం చేశాయి. కేవలం 1908, 2000, 2016 మాత్రమే కాదు.. హైదరాబాద్ చరిత్రలో సెప్టెంబర్ మిగిల్చిన చేదు అనుభవాలు ఇంకెన్నో ఉన్నాయంటున్నారు నగరవాసులు.1591 నుంచి 1908 వరకు 14 సార్లు హైదరాబాద్ నగరాన్ని వరదలు ముంచెత్తాయి. 1631, 1831, 1903 సంవత్సరాల్లో భారీ వరదలతో భాగ్యనగరం అల్లాడిపోయింది. ఆ వరదలు.. పెద్ద ఎత్తున ధన నష్టంతో పాటు ప్రాణ నష్టం కూడా మిగిల్చాయి. 1908 సెప్టెంబరు వరదల్లో హైదరాబాద్ నగరంలోని ఏకంగా 2 వేల ఇళ్లు కొట్టుకుపోవటం.. 15 వేల మంది మృతి చెందటం.. 20 వేల మంది నిరాశ్రయులవటం.. ఇప్పటికీ నగర చరిత్రలో ఓ భీకర అనుభవమే. ఆ వరదల సమయంలో వారం రోజుల పాటు జనజీవనం స్తంభించిపోయింది.1631లో కుతుబ్ షాహీ ఆరో పాలకుడు.. అబ్దుల్లా కుతుబ్ షా కాలంలో వచ్చిన వరదలకు భవనాలు ధ్వంసం అయ్యాయి. మూసీ నది చుట్టు ప్రక్కల ఉన్న ఇళ్లు వరదలకు కొట్టుకుపోయాయి. వేలాది మంది నిరాశ్రయులైనట్టు చరిత్ర చెప్తోంది. 1831లో అసఫ్ జాహీ నాలుగో మీర్ ఫరుకుందా అలీఖాన్ నాసరుదౌలా పాలనా సమయంలోనూ.. భాగ్యనగరంలో భారీ వరదలు వచ్చాయి. ఆ సమయంలో.. నిర్మాణంలో ఉన్న చాదర్‌ఘాట్ వంతెన కొట్టుకుపోయింది. ఆరో నిజాం మీర్ మహబూబ్ అలీ పాలనా కాలంలోనూ.. 1903లో సెప్టెంబర్ నెలలోనే భారీ వర్షాలకు హైదరాబాద్ నగరం అల్లాడిపోయింది.ఇలా... 1968, 1984, 2000, 2007, 2016, 2020 సంవత్సరాల్లోనూ భారీ వర్షాలు కురిసి మూసీ నది

## సముద్ర తీరానికి 30 కిలోమీటర్ల రోడ్లకు స్టెయిన్‌లెస్ స్టీల్ వాడాలి

సింధుదుర్గ్‌లో ఇటీవల 35 అడుగుల ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం కూలిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ అంశం గురించి కేంద్ర రోడ్డు, రవాణా, హైవేస్ మంత్రి నితిన్ గడ్కరీ స్పందించారు. ఒకవేళ స్టెయిన్‌లెస్ స్టీల్‌తో ఆ విగ్రహాన్ని నిర్మించి ఉంటే, అప్పుడు ఆ విగ్రహం కూలి ఉండేది కాదు అని ఆయన అన్నారు. సముద్ర తీర ప్రాంతాల్లో రస్ట్ రెసిస్టెంట్ మెటీరియల్స్ వాడకం ముఖ్యమని ఆయన గుర్తు చేశారు. తుప్పు పట్టని ఇనుము వాడాలని సూచించారు. సముద్రానికి దగ్గరలో నిర్మిస్తున్న బ్రిడ్జ్‌లకు స్టెయిన్‌లెస్ స్టీల్ వాడాలని గత మూడేళ్ల నుంచి చెబుతున్నాని పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రిగా ఉన్న సమయంలో ముంబైలో 55 ఫ్లైఓవర్ల నిర్మాణ పనులను పర్యవేక్షించానని, ఐరన్ రాడ్లకు ఏదో ఒక పౌడర్ వేసి వాటిని రస్ట్ ప్రూఫ్‌గా చూపించారని, కానీ ఆ ఇనుము తుప్పు పట్టిందన్నారు. సముద్ర తీరానికి 30 కిలోమీటర్ల పరిధిలో ఉండే అన్ని రోడ్లకు స్టెయిన్‌లెస్ స్టీల్ వాడాలని సూచిస్తున్నట్లు తెలిపారు.ఒకవేళ ఇటీవల కూలిన ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని స్టెయిన్‌లెస్ స్టీల్‌తో చేసి ఉంటే, అది కూలేది కాదు అని మంత్రి గడ్కరీ తెలిపారు.నేవీ డే సెలబ్రేషన్స్ సందర్భంగా 2023 డిసెంబర్ 4వ తేదీన శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఓపెన్ చేశారు. అయితే ఆ విగ్రహం ఆగస్టు 26వ తేదీన కూలింది. ఈ ఘటనలో సింధుదుర్గ్ పోలీసులు శిల్పి జయదీప్ ఆప్టే గురించి లుకౌట్ నోటీసులు జారీ చేశారు.

## తెలంగాణలో రేవంత్ రెడ్డి చేసేది కరెక్ట్,

**హైదరాబాద్ :** తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన హైడ్రా చేస్తున్న కూల్చివేత పట్ల పవన్ కల్యాణ్ ప్రశంసించారు. హైడ్రా లాంటి వ్యవస్థ మంచిదే అని, రేవంత్ రెడ్డి చేస్తున్న పని మంచిదే అని కొనియాడారు. వరద రావడం లేదనే ఉద్దేశంతో తెలంగాణలోనే కాక ఏపీలో కూడా ఎంతో మంది పరివాహక ప్రాంతాలను ఆక్రమించి ఇళ్లు కట్టుకున్నారని చెప్పారు. ఇందుకు ఒకరు కారణం కాదని.. ఎంతో మంది వ్యక్తులు ఎన్నో ఏళ్లుగా ఇలా ఆక్రమణలకు పాల్పడడం వల్లే ప్రస్తుతం వరదలు వస్తున్నాయని పవన్ కల్యాణ్ అన్నారు."2014-19లో చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో వచ్చిన హుదూద్ తుపాను వేళ ముఖ్యమంత్రి చాలా సమర్థంగా వ్యవహరించారు. ఆ సమయంలో కూడా నేను రూ.50 లక్షల విరాళం ఇచ్చాను. నిన్న కూడా విజయవాడ వరదల కోసం రూ.కోటి సీఎం రిలీఫ్ ఫండ్ కు ఇచ్చాను. బుడమేరు వాగు చుట్టుపక్కల దాదాపు 90 శాతం ఆక్రమణలు ఉన్నాయి. ఆ స్థలాల్లో ఇళ్లు కూడా నిర్మించేవారు. ఆ ఇళ్లకు కనీసం డ్రైనేజీ సౌకర్యం సరిగ్గా లేదు. హైదరాబాద్ లో కూడా ఈ మధ్య హైడ్రా వ్యవస్థ ఏర్పాటు చేశారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో, బఫర్ జోన్ పరిధుల్లో నిర్మాణాలు చేపట్టిన వాటిని కూల్చేస్తున్నారు.

20 - 30 ఏళ్లుగా ఏ వరద లేదు కదా అనే ఉద్దేశంతో చాలా మంది చెరువు పరివాహక ప్రాంతాలను ఆక్రమించేశారు. నదీ పరివాహక ప్రాంతాల్లో లే అవుట్లు చేయడం అనేది కొన్ని ఏళ్లుగా జరుగుతూనే ఉంది. ఇదేదో ఒకరి పని కాదు. కానీ, గత వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం తమ హాయాంలో ఎంతో కొంత చర్యలు తీసుకొని ఉండాల్సింది. ఇప్పుడు చంద్రబాబు ఆ వయసులో కూడా పొక్లెయిన్‌లు, పడవలు, బుల్డోజర్లు ఎక్కి చేరుకోలేని ప్రాంతాలకు సైతం చేరుకోవడం చాలా అభినందనీయం. అలాంటి వ్యక్తిని వైసీపీ నేతలు విమర్శిస్తున్నారు. ఒక్కసారి ఆయన పనిని గుర్తించి వైసీపీ నేతలు మాట్లాడాలి" అని పవన్ కల్యాణ్ అన్నారు.

## భారీ వర్షాలు ,విపత్కర పరిస్థితుల్లో ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలి

**హైదరాబాద్ :** ప్రకృతి విలయ తాండవం చేస్తున్నప్పుడు మనమందరం జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నా ఎక్కువగా విపరీతమైన వర్షాలు పడుతున్నప్పుడు జాగ్రత్త చర్యలు తీసుకోండని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్యాబినెట్ మంత్రులు ,ఎమ్మెల్యేలు, ఎంపీలు పార్టీ మొత్తం పునరావాస కార్యక్రమాల్లో నిమగ్నమై ఉంది. రాజకీయం చేసే వారు రాజకీయం చేస్తుంటారు..ప్రజలకు అండగా ఉండే బాధ్యత గల ప్రభుత్వంగా మేము అన్ని రకాల కార్యక్రమాలు చేస్తున్నాం. ప్రకృతి విపత్తును అపగలిగే శక్తి ఎవరికీ లేదు. దాని నుండి ఏవిధంగా నివారించుకోవాలి..ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ప్రభుత్వం నుండి చెప్తున్నాం. నష్టాన్ని ఏ విధంగా పూడ్చుకోవాలని ప్రయత్నం చూస్తున్నాం..కేంద్రం నుండి సహకారం కోరుతున్నాం. మనం కూడా మన బాధ్యతగా కార్యక్రమాలు నిర్వహించుకునే ప్రయత్నం చేద్దాం. ఎక్కడైనా విపత్తు వస్తె రాష్ట్ర వ్యాప్తంగా అధికారులందరికి ఆదేశాలు ఇచ్చాం. అధికారులంతా స్థానికంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలి. పార్టీ శ్రేణులు ప్రజల్లో ఉండి సహాయ కార్యక్రమాల్లో ఉండాలని మా పార్టీ నాయకత్వాన్ని కోరినం. మేము కూడా నియోజకవర్గాల్లో ఎక్కడ కూడా ప్రజలకు ఇబ్బందులు లేకుండా పర్యవేక్షిస్తున్నాం. ప్రభుత్వం చేయడమే కాదు ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలు ప్రభుత్వానికి అండగా ఉంటూ సహకారాలు అందించాలి. ప్రజా పాలన లో ఈ ప్రభుత్వం మీ అందరికీ అండగా ఉంటుందని మాట ఇస్తున్నానని అన్నారు.

## పవర్ లూం క్లస్టర్‌ను మంజూరు చేయండి



-మొదటిపేజీ తరువాయి

నేపథ్యంలో సబ్సిడీని 80 శాతం మేరకు పెంచాలని కోరారు. ఢిల్లీలో గిరిరాజ్ సింగ్ ను కలిసిన బండి సంజయ్ ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. సిరిసిల్లలో పవర్ లూం క్లస్టర్ ను ఏర్పాటు చేయడంవల్ల వేలాది మంది నేత కార్మికులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. ముఖ్యంగా యంత్రాల ఆధునీకరణతోపాటు ఉత్పాదకతను, కార్మికుల మధ్య ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంచుతుందన్నారు. నాణ్యమైన వస్త్రాలను అందించడంతోపాటు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. అట్లాగే యార్న్ డిపో ఏర్పాటువల్ల సిరిసిల్లో నేత కార్మికులకు ముడి సరకులు సులభంగా తక్కువ ధరకు లభిస్తాయన్నారు. ప్రస్తుతం నేత కార్మికులు తీవ్రమైన ఆర్ధిక ఇబ్బందుల్లో ఉన్నారని, పెరిగిన ఖర్చులవల్ల ముడిసరకులను కూడా కొనుగోలు చేయడం కష్టమైందన్నరు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఇస్తున్న సబ్సిడీని 80 శాతానికి పెంచడంతోపాటు పావులా వడ్డీకే రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బండి సంజయ్ విజ&ఝప్తిపట్ల జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ సానుకూలంగా స్పందించారు. యార్న్ డిపో ఏర్పాటుతోపాటు పవర్ లూం క్లస్టర్ మంజూరుపై చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. 80 శాతం సబ్సిడీ, పావులా వడ్డీకే రుణాలు వంటి అంశాల అమలు సాధ్యాసాధ్యాలపై ఉన్నతాధికారులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.

## సంపాదకీయం

# హత్యాచారాలకు ముగింపు ఎప్పుడు?

నిర్భయ ఘటనతో నిందితులకు ఉరిశిక్ష, దిశా కేసులో నిందితులకు ఎన్‌కౌంటర్ జరిగిపోయింది. అయినా ఈ దారుణ , మారణ ఘటనలు ఆగిపోయాయా? కొంతలో కొంత మేర అయినా తగ్గాయా? రెట్టింపు అయ్యాయి తప్ప తగ్గలేదు. హత్యాచారాలు పెరిగినా మన నినాదం, విధానంలో ఏ మార్పూ రాలేదు. ఇటీవల ఆర్జీకర్ ఆసుపత్రిలో ట్రెయినీ డాక్టర్‌పై హత్యాచార ఘటనలో నిందితుడికి ఉరిశిక్ష వేయండి అని డిమాండ్ ఒక్కటే.. సమస్యకు మూలం అని ఆలోచించకుండా ఆవేశపూరిత డైలాగ్‌లతో ముందుకు వెళ్తే, రేపు మన ఇంట్లోనే ఓ దీపం ఆరిపోవచ్చు. ఇక హత్యాచారాలు జరిగితేనే అవి తీవ్రమైనవిగా ఉంటేనే స్పందించేలా జనాలను మీడియా ట్యూన్ చేసింది. హాస్టల్ బాత్రూంలో హిడెన్ కెమెరాలు ఉన్నాయని, అమ్మాయిలు ఆందోళన చేస్తే ఎవరూ స్పందించలేదు.. ఇలాంటి ఘటనలతో కలత చెంది ఓ అమ్మాయి ఆత్మహత్య చేసుకుంటే గాని స్పందించని స్థితికి వచ్చేశాం. వీటన్నింటికి పరిష్కార మార్గం ఆలోచించకపోతే ఆడబిడ్డలు మన దేశంలో మ్యూజియంలో చూసుకునే వాళ్లలా మారిపోతారు. కోల్‌కతా మెడికో ఘటనపై దేశం స్పందించిన విధానం ఓ ఆశను రేకెత్తించింది. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు దేశమంతా నిరసనలు తెలపడం ఆశను తట్టిలేపితే.. కేవలం ఓ హత్యాచారం జరిగినప్పుడు మాత్రమే స్పందించే విధానం కలిచివేసింది. నిర్భయ ఉదంతం తర్వాత మళ్లీ అదే స్థాయిలో అనేక ఘటనలు చోటు చేసుకున్నా.. మళ్లీ అదే స్థాయిలో స్పందన వ్యక్తం కాలేదు. మీడియా కొన్నింటికి మాత్రమే ప్రాధాన్యత ఇవ్వడం వలన జనాలు కూడా వాటిపై మాత్రమే భావావేశాన్ని ప్రదర్శిస్తున్నారు. దేశంలో నిత్యం వందలాది యువతులు కిడ్నాప్ అవుతున్నారు.. లైంగిక దాడులకు గురి అవుతున్నారు. కేవలం హత్యాచార విషయంలో మాత్రమే సమాజం, జనం ఎందుకు తీవ్ర భావోద్వేగాన్ని వెలిబుచ్చుతున్నారు? 2019-2023 మధ్యలోనే 13.13 లక్షల మంది ఆడపిల్లలు మిస్సయ్యారు. 2022లో 62,099 మంది బాలికలు కిడ్నాప్ అయినట్టు %చీజ=దీ%- (జాతీయ నేర గణంకాల నివేదిక) గణాంకాలే చెబుతున్నాయి. గత మూడేళ్లలో భారతదేశంలో కనిపించకుండా పోయిన ఆడవాళ్ల సంఖ్య 31,000 మంది. వీళ్లలో 2,944 మంది 18 ఏళ్ల వయస్కులే. వీళ్లు ఏమైపోతున్నట్టు..? ఎక్కడికి వెళ్తున్నట్లు..? గణాంకాలతో సహా విషయాలు బయటకు వస్తున్నా.. ఎందుకు ఎవరూ స్పందించడం లేదు..? తీవ్రమైన హత్యాచారం అయితేనే స్పందించే దశకు సమాజం చేరుకోవడం విషాదం. ప్రపంచీకరణకు ద్వారాలు తెరిసినప్పుడే ఈ దుస్థితి దేశంలోకి ఎంట్రీ పాస్ తీసుకున్నది. 90వ దశకంలోనే మానవ సంబంధాలను కత్తిరించింది. దాని దుష్ప్రభావాలు మెల్లగా కనిపిస్తూనే ఉన్నాయి. అదే ఇంట్లో వావి వరసలకు విలువ లేకుండా చేసింది. అందులో భాగమే.. ఓ ప్రవాసనంలా కొనసాగుతోన్న హత్యాచార ఘటనలు. సామాజిక మాధ్యమాల్లో కనిపించే అభ్యంతరకర సన్నివేశాలు, సినిమాల్లో వచ్చే కొన్ని సీన్స్. ఎంత అభ్యంతరకరంగా ఉంటున్నాయో చూస్తూనే ఉన్నాం. వీటిని ప్రపంచీకరణ పరిచయం చేసింది. ప్రపంచీకరణ మానవ సంబంధాలను దెబ్బతీయడమే కాదు.. అమ్మాయిలను అంగడి సరకు చేసేసిందనేది ఓపెన్ సీక్రెట్. స్త్రీ శరీరాన్ని రెచ్చగొట్టే సరకుగా, స్త్రీని ఎంజాయ్ బుల్ ఫ్లెష్‌గా స్థిరపరిచే భావనను ప్రపంచీకరణ తీసుకొచ్చింది. ఎప్పుడో పదేళ్ల కిందట నిర్భయ ఘటన జరిగినప్పుడు ...దేశమంతా కదిలి ప్రత్యేక చట్టం కోసం డిమాండ్ చేసింది. దాంతోనే నిర్భయ చట్టం అమల్లోకి వచ్చింది.. కానీ, చట్టం అమల్లోకి వచ్చినా హత్యాచారాలకు బ్రేక్ పడిందా? మొన్నటి నిర్భయ నుంచి నిన్నటి అభయ వరకు హత్యాచార ఘటనల పరంపర కొనసాగుతూనే ఉంది. చట్టం కొందరికి చుట్టంలా మారింది. ఈ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తే ఇవేవీ ఉండవని చెప్పే అమాయక జనం ఇంకా ఉన్నారు.. అలాగే, దారుణ ఘటనలకు పాల్పడిన నిందితుడినీ అక్కడిక్కడే ఎన్‌కౌంటర్ చేస్తే మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృత్తం కావని చెప్పే ఆవేశం స్టార్లూ ఉన్నారు. సత్వర చర్యల పేరిట దూకుడు మాని యావత్ సమాజం హత్యాచారాలపై శాశ్వత పరిష్కారం తీసుకోకపోతే.. ఆడబిడ్డలు మన దేశంలో మ్యూజియంలో చూసుకునే వాళ్లలా మారిపోతారు.

# దేశాధ్యక్షులు అయిన తత్వవేత్త




డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ (సెప్టెంబర్ 5, 1888- ఏప్రిల్ 17, 1975) భారత దేశపు మొట్ట మొదటి ఉప రాష్ట్రపతి, రెండవ రాష్ట్రపతి. భారతీయ తాత్విక చింతనలో పాశ్చాత్య తత్వాన్ని ప్రవేశ పెట్టారని పేరెన్నిక గన్న మహా మహొపాధ్యాయుడు. రెండు పర్యాయాలు ఉప రాష్ట్రపతి పదవి చేపట్టి, తరువాత రాష్ట్రపతిగా ఒక పర్యాయం పదవిని చేపట్టి, భారత దేశపు అత్యంత క్లిష్టకాలంలో (చైనా, పాకిస్తాన్లతో యుద్ధ సమయం) నాటి ప్రధానులకు సమయోచిత మార్గనిర్దేశం చేశారు. మహా మేధావిగా, గొప్పవ్యక్తిగా, గొప్ప గ్రంథకర్తగా, తత్వవేత్తగా, ప్రపంచ దేశాల మన్ననను అందుకున్న రాధాకృష్ణన్ భారతీయ మహర్షుల కోవకు చెందిన వారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ సెప్టెంబర్ 5- 1888న మద్రాసుకు ఈశాన్యంగా 64 కి.మీల దూరమున ఉన్న తిరుత్తణిలో తమిళ నాడుకు వలస వెళ్లిన తెలుగు దంపతులు అయిన సర్వేపల్లి వీరస్వామి, సీతమ్మ దంపతులకు జన్మించారు. వీరా స్వామి ఒక జమీందారీలో తహసిల్దార్. వారి మాతృభాష తెలుగు. సర్వేపల్లి బాల్యము, విద్యా భ్యాసము ఎక్కువగా తిరుత్తణి, తిరుపతిలోనే గడిచి పోయాయి. ప్రాథమిక విద్య తిరుత్తణిలో సాగింది. తిరుపతి, నెల్లూరు, మద్రాసు క్రిస్టియన్ కాలేజీ మున్నగు చోట్ల చదివి ఎం.ఏ పట్టా పొందారు. బాల్యం నుండి అసాధారణమైన తెలివి తేటలు కలవారాయన. 21 సంవత్సరాలైనా దాటని వయసులో ఆయన మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో ప్రొఫెసర్ అయ్యారు. తత్వ శాస్త్రంలో ఆయన ప్రతిభను తెలుసుకుని, మైసూరు విశ్వ విద్యాలయం ఉపకులపతి హెచ్.వి.నంజుండయ్య ఆయనను పిలిపించి ప్రొఫెసర్ గా నియమించారు. ఆయన ఉపన్యాసాలను ఎంతో శ్రద్ధగా వినేవారు విద్యార్థులు. కలకత్తా విశ్వ విద్యాలయంలో ఆచార్య పదవి చేపట్టమని, డా. అశుతోష్ ముఖర్జీ, రవీంద్రనాథ టాగూర్‌లు కోరారు. దాంతో అతను కలకత్తా వెళ్ళారు. కలకత్తా విశ్వ విద్యాలయంలో ఆచార్యులుగా వున్నప్పుడు అతను 'భారతీయ తత్వశాస్త్రం' అన్న గ్రంథం వ్రాశారు. ఆ గ్రంథం విదేశీ పండితుల ప్రశంస లందుకున్నది. 1931లో డా. సి.ఆర్.రెడ్డి గారి తర్వాత రాధాకృష్ణన్ ఆంధ్ర విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సిలర్‌గా పనిచేశారు. అప్పట్లో డా. రాధాకృష్ణన్ పిలుపును అనుసరించి ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ, హుమయూన్ కబీర్ వంటి మేధావులు ఆంధ్ర విశ్వ విద్యాలయంలో ప్రొఫెసర్లుగా పనిచేశారు. 1931లోనే రాధాకృష్ణన్ "లీగ్ ఆఫ్ నేషన్స్ 'ఇంటలెక్చ్యుయల్ కో-ఆపరేషన్ కమిటి'" సభ్యులుగా ఎన్నుకో బడినారు. 1936లో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో ప్రాచ్య మతాల గౌరవ అధ్యాపకునిగా అయినారు. చైనా, అమెరికా దేశాల్లో పర్యటించి పెక్కు ప్రసంగాలు చేశారు. 1946లో ఏర్పడిన భారత రాజ్యాంగ పరిషత్ సభ్యులు అయినారు. 1947 ఆగస్టు 14-15తేదీన మధ్య రాత్రి 'స్వాతంత్ర్యోదయం' సందర్భాన రాధాకృష్ణన్ చేసిన ప్రసంగం సభ్యులను ఎంతో ఉత్తేజ పరిచింది. 1949లో భారత దేశంలో ఉన్నత విద్యా సంస్కరణలు ప్రవేశపెట్టాలి అన్న లక్ష్యంతో ప్రభుత్వం ఒక కమిటి నియమించింది. దానికి అధ్యక్షుడు డా. రాధాకృష్ణననే. డా.రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూ కోరిక మేరకు 1952-62 వరకు భారత ఉప రాష్ట్రపతిగా పనిచేశారు. రాధాకృష్ణన్ రాష్ట్రపతిగా ఉన్నప్పుడు ఆయన శిష్యులు, అభిమానులు పుట్టిన రోజును ఘనంగా చేస్తామని కోరగా, దానికి బదులు ఆ రోజును ఉపాధ్యాయ దినోత్సవంగా చేయాలని అతను కోరారట. ఆరోజు నుంచే ఆయన పుట్టిన రోజును "ఉపాధ్యాయ దినోత్సవం"గా జరుపు కోవడం ఆనవాయితీగా మారింది. రాధాకృష్ణన్ ది చాలాపేద కుటుంబం. ఉన్నత విద్య చదివించే స్తోమత లేదని తండ్రి వీరాస్వామి కొడుకును పూజారి వృత్తి చేయ మన్నారు. కానీ రాధాకృష్ణన్‌కు చదువంటే ప్రాణం. అందుకే ఉన్నత పాఠశాల చదువుకోసం తిరుపతి లోని మిషనరీ పాఠశాలలో చేరారు. ఇక అప్పటినుంచీ చదువంతా ఉపకార వేతనాల తోనే సాగి పోయింది. భోజనం చేసేందుకు అరిటాకు కూడా కొనలేని పరిస్థితుల్లో అతను నేలను శుభ్ర పరచుకొని భోజనం చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. రాష్ట్రపతిగా ఉన్నప్పుడు వచ్చే వేతనంలో కేవలం 25 శాతం తీసుకుని మిగతాది ప్రధాన మంత్రి సహాయ నిధికి తిరిగి యిచ్చేవారు. ఆయన దృష్టిలో తత్వము అనేది జీవితాన్ని అర్థం చేసు కోవటానికి ఒక మార్గము, భారతీయ తత్వమును అర్థం చేసు కోవటం అనేది ఒక సాంస్కృతిక చికిత్సగా భావించే వారు. భారతీయ ఆలోచనా దృక్పథాన్ని పాశ్చాత్య పరిభాషలో చెప్పి, అందులో వివేకము, తర్కము ఇమిడి ఉన్నాయని చూపించి, భారతీయ తాత్విక చింతన ఏమాత్రం తక్కువ కాదని నిరూపించారు. మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో తాత్విక శాస్త్ర ఉపన్యాసకులుగా, ఉప ప్రాధ్యాపకులుగా, ప్రాధ్యాపకులుగా వివిధ పదవులను అలంకరించారు. 1918 నుండి 1921 వరకు మైసూరు విశ్వ విద్యాలయంలో తత్వశాస్త్ర ప్రాధ్యాపకులుగా (ప్రొఫెసర్) పని చేసారు. 1921లో, అప్పటి భారతదేశం లోని కలకత్తా విశ్వ విద్యాలయంలో ముఖ్య తాత్విక పీఠమైన, కింగ్ జార్జ్ 5 చెయిర్ ఆఫ్ మెంటల్ అండ్ మోరల్ సైన్స్ కు రాధాకృష్ణన్‌ను నియమించారు. 1926 జూన్‌లో బ్రిటనులో జరిగిన విశ్వ విద్యాలయాల కాంగ్రెస్ లో కలకత్తా విశ్వ విద్యాలయానికి ప్రాతినిధ్యం వహించారు. తరువాత ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డు విశ్వవిద్యాలయం నిర్వహించే అంతర్జాతీయ తాత్విక కాంగ్రెస్‌లో సెప్టెంబర్ 1926లో కూడా కలకత్తా విశ్వ విద్యాలయానికి ప్రాతినిధ్యం వహించారు. 1931 నుండి 1936 వరకు ఆంధ్ర విశ్వ విద్యాలయానికి ఉపకులపతి (వైస్ ఛాన్సలర్)గా పని చేసారు. 1936లో, స్పాల్డింగ్ ప్రొఫెసర్ ఆఫ్ ఈస్ట్రన్ రిలీజియన్స్ అండ్ ఎథిక్స్ అనే పీఠంలో ఆక్స్‌ఫర్డు విశ్వ విద్యాలయంలో 1952లో భారతదేశ ఉప రాష్ట్రపతి పదవిని అలంకరించే వరకు కొన సాగారు. 1939 నుండి 1948 వరకు బెనారస్ హిందూ విశ్వ విద్యాలయానికి ఉపకులపతి (వైస్ ఛాన్సలర్)గా, 1949 నుండి 1952 వరకు రష్యాలో భారత రాయబారిగా పని చేసారు. 1946 నుండి 1950 వరకు పలుమార్లు భారతదేశం తరుపున యునెస్కో సభ్య బృందానికి అధ్యక్షత వహించారు. 1948లో విశ్వ విద్యాలయాల విద్యా కమిషనుకు అధ్యక్షుడిగా భారత ప్రభుత్వంచే నియమింప బడ్డారు. 1948లో యునెస్కో కార్యనిర్వాహక బృందానికి అధ్యక్షుడిగా ఉన్నారు. 1952లో యునెస్కో అధ్యక్షునిగా ఎంపిక అయ్యారు. 1962లో బ్రిటీషు ఎకాడమీకి గౌరవ సభ్యునిగా ఎన్నుకో బడ్డారు. 1931లో బ్రిటీషు ప్రభుత్వం వారు ఇచ్చే ప్రతిష్ఠాత్మక "సర్" బిరుదు ఆయనను వరించింది.

1954లో మానవ సమాజానికి ఆయన చేసిన కృషికి గుర్తింపుగా భారత దేశంలోని అత్యంత ప్రతిష్ఠాత్మకమైన "భారతరత్న" బిరుదు పొందారు. 1961లో జర్మనీ పుస్తక సదస్సు యొక్క శాంతి బహుమానం పొందారు. 1963 జూన్ 12న బకింగ్ హామ్ ప్యాలెస్ లోని ఆర్డర్ ఆఫ్ మెరిట్‌కి గౌరవ సభ్యునిగా ఎన్నుకో బడ్డారు. ప్రపంచ ప్రఖ్యాత విశ్వ విద్యాలయాలయిన ఆక్స్‌ఫర్డు, కేంబ్రిడ్జి, మొదలయిన వాటి నుండి వందకు పైగా గౌరవ పురస్కారాలు, డాక్టరేటులు సంపాదించారు.

# తొలి తెలుగు క్రైస్తవ కవి

ఆంధ్రక్రైస్తవ సంకీర్తనా పితామహులు, తెలుగు క్రైస్తవ సంఘ పితామహుడు అని పిలువబడే కవిశేఖరుడు చౌదరి పురుషోత్తం పేరు వినని, ఆయన పాట గానం చేయని తెలుగు క్రైస్తవులు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. ప్రముఖ వాగ్గేకారుల, ముఖ్యంగా త్యాగరాయ కృతులతో గేయకవిత శిఖరాయమాన ప్రాభవాన్ని సంతరించుకొన్న 19వ శతాబ్దిలో, హిందూ దేవుళ్ళనే కీర్తించేందుకు కృతులుగాని, కీర్తనలు గాని కోకొల్లలుగా జన బాహుళ్యానికి అందుబాటులోకి వచ్చిన తరుణంలో 19వ శతాబ్ది పూర్వార్ధంలోనే మొట్ట మొదటి సారిగా అన్య మతానికి చెందిన దేవుని కీర్తించేందుకు కీర్తనలను రచించిన కవి పురుషోత్తమ చౌదరి. 19వ శతాబ్దిలో క్రైస్తవ మతాన్ని స్వీకరించి, మనసా, వాచా, కర్మణా, క్రైస్తవ మత ప్రచారార్థం రచనలు చేసిన తొలి తెలుగు క్రైస్తవ కవి పురుషోత్తమ చౌదరి. అనేక క్రైస్తవ పద్య కృతులను, కీర్తనలను రచించి ఆంధ్రక్రైస్తవ సార్వభౌముడు'గా ఖ్యాతి నొందారు. పురుషోత్తం చౌదరి (సెప్టెంబరు 5, 1803 - ఆగష్టు 23, 1890) తెలుగు క్రైస్తవ పదకవితా పితామహుడు. తొలి తెలుగు క్రైస్తవ వాగ్గేయకారులు. సి.పి. బ్రౌన్, త్యాగరాజుకు సమకాలికులు. తాను రాసిన కీర్తన లను స్వయంగా గానం చేస్తూ ప్రజా బాహుళ్యానికి అందించారు. శ్రీకాకుళం జిల్లా తెంబూరు (పాతపట్నం) శివారు మదనాపురం (తెంబూరు (పాతపట్నం) లో 1803, సెప్టెంబరు 5 న బెంగాలీ బ్రాహ్మణ కుటుంబానికి చెందిన సుభద్రాదేవి, కూర్మానాథ చౌదరి దంపతులకు జన్మించారు. తల్లివీరి పూర్వీకులు పశ్చిమ బెంగాలు నుండి ఒరిస్సా ప్రాంతానికి వచ్చి స్థిరపడిన బెంగాల్ బ్రాహ్మణులు. తమ మతాచారాల ప్రకారం పురుషోత్తమ చౌదరికి ఏడు సంవత్సరాలప్పుడే ఉపనయన సంస్కారం జరిపి, గాయత్రీ మంత్రాన్ని ఉపదేశించారు. పురుషోత్తం చౌదరి బాల్యం నుండే మతనిష్ట కలిగి ఉండేవారు. నిరంతర విగ్రహారాధన, తీర్థ యాత్రలతో పాటు భుజాలపై వైష్ణవ మత సూచకాలైన శంఖు చక్రాల్ని కూడ కాల్పించు కొన్నారు. 1823 లో తన మేనమామ కుమార్తె యైన రాధామణి దేవిని వివాహం చేసికొన్నారు. సంస్కృతం, ఒరియా, తెలుగు భాషల్లో ప్రావీణ్యతను సంపాదించి, 20 సంవత్సరాలకే కవిత్వం రాయడం ఆరంభించారు. క్రైస్తవ్యాన్ని స్వీకరించక మునుపు చాలా హిందూ మత సంబంధిత భక్తి రచనల్ని చేశారు. ఆయన తన అన్న గారి పాఠశాలలో పనిచేస్తుండే వారు. అప్పుడే క్రైస్తవ్యం పట్ల ఆసక్తి కలిగి, దాని గురించి తెలుసు కోవాలనే తపనతో అన్వేషించడం మొదలు పెట్టారు. అదే సమయంలో ఆధునిక ప్రేషిత పితామహుడు ( %ఖీ్ప్రవతీ శీట ఎశీంవతీఅ ఎఱంంఱశీఅం% ) గా పేరుగాంచిన విలియమ్ కేరీ తెలుగులో వ్రాసిన కరపత్రం ( %ఱ్తీఖ్ట్% ) ఒకటి పురుషోత్తంకు చేతికి అందింది. అది



చదివిన పురుషోత్తంకు క్రీస్తు గురించి మరి యెక్కువగా తెలుసు కోవాలని పించింది. దైవ సంకల్పం ప్రకారం మిషనరీ హెలెన్ నాట్, విలియమ్ డాసన్ మొదలైన క్రైస్తవ ప్రముఖులతో పరిచయం కలిగటం, అప్పటికే రెవ. ప్రిచెట్ (1818) తెలుగులో అనువదించిన నూతన నిబంధన తన చేతికందటంతో ఆయన ఆశ నెరవేరింది. పురుషోత్తం చౌదరి దాన్ని బాగా చదివారు. 1829 లో విశాఖపట్నంలో క్రైస్తవ సాహిత్యాన్ని అధ్యయనం చేశారు. 1833 అక్టోబరు 6 వ తేదీన క్రీస్తుని అనుసరించాలని నిర్ణయించు కొన్నారు. 1833లో 'కులాచార పరీక్ష' అనే పత్రికను రాసి, కులవ్యవస్థను ఖండించారు. 1833 అక్టోబరులో కటక్‌లో 'బాప్తిస్మం' తీసుకొని, క్రైస్తవ మత ప్రచారం ప్రారంభించారు. 18 రోజులు కాలినడకన పాటలు పాడుకుంటూ ప్రచారం చేస్తూ మద్రాసు వెళ్లారు. 1833 అక్టోబరు 6 వ తేదీన అదే రోజు తన తోటి క్రైస్తవులతో కలిసి ఆరాధిస్తూ..."మా యేసుక్రీస్తుని %-% మరుగు గల్గెనురా, నా యాత్మ ఘన రక్ష %-% నగము నెక్కెనురా"...అనే కీర్తనను పాడారు. అది తెలుగులో వెలువడిన మొట్టమొదటి క్రైస్తవ గీతం. పురుషోత్తం క్రైస్తవుడవ్వడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల నుండి ఎంతో వ్యతిరేకతను, మరెన్నో అవరోధాలను ఎదుర్కోవలసి వచ్చింది. కాని ఈ శోధనలన్నీ తనలో నిరాశను కలిగించడానికి బదులుగా తాను పొందిన రక్షణానుభవాన్ని ఇతరులకు ప్రకటించాలనే తృష్ణను పెంచాయి. 1836 ఏప్రిల్ 3 వ తేదీన ఆయన భార్య రాధామణి దేవి కూడా క్రైస్తవ్యాన్ని స్వీకరించారు. ఆ సంవత్సరమే చౌదరిని మిషనరీగా అభిషేకించారు. అనేక శ్రమలకు, తిరస్కారాలకు గురైనప్పటికీ, విశ్వాసంలో వెనుకడుగు వేయక, వేలకొలది మైళ్ళు కాలినడకను ప్రయాణించి, ఆంధ్ర దేశంలో అధికభాగం పర్యటిస్తూ విస్తృత సేవ చేసి, తెలుగు క్రైస్తవ సంఘ పితామహుడయ్యారు. చౌదరి విరచిత ఆణిముత్యాల లాంటి పాటలన్నీ కేవలం భక్తిపూరిత మైనవే కాకుండా, సాహితీ సంపదతో తుల తూగు తుంటాయి. కేవలం కీర్తనల్ని మాత్రమే గాక " క్రైస్తవ నీతి ప్రకాశం, సత్య వేద సార సంగ్రహం, "కులాచార పరీక్ష" ఇత్యాది ఎన్నో గ్రంథాల్ని కూడా రచించారు. ఆయన రచనల్లో ఎక్కువగా విగ్రహారాధనని ఖండించారు. ఆయన వ్రాసిన ప్రతి పాట స్వీయ జీవితానుభవ లోతుల్లో నుండి పెల్లుబికినదే. అందుకే అవి ఈ నాటికీ తెలుగు క్రైస్తవ సాహిత్యంలో సజీవ సంకీర్తనలుగా నిలిచి పోయాయి. 1882 లో కనుచూపు పూర్తిగా మందగించిన సమయంలో తన కుమార్తెను పిలిపించుకొని, "సకలేంద్రియములారా - చాలు మీ పనిదీరె" అనే పాటను పాడి, ఆమెచే వ్రాయించారు. చివరకు 1890, ఆగస్టు 26 న తన 87 వ యేట ప్రభువుని చేరుకొన్నారు. చౌదరి కవి ఎన్నో కీర్తనలు రచించారు. పద్య కావ్యాల రచనలలో పద్య కృతులు ఐదు లభిస్తున్నాయి. వాటిలో రెండు శతకాలు - ఒకటి 'యేసు నాయక శతకము'బీ రెండవది 'యేసు క్రీస్తు ప్రభు శతకము'. ఇక, 'పంచ చామర పన్నములు' పంచ చామర ఛందస్సులో మకుట సహితంగా యెహోరీవాను దలతున్" అన్న కీర్తనను పొందు పరిచాడు కవి. సాగిన అర్ధశతి. 'పంచ రత్నములు' ఐదు సీస పద్యాల సంకలనం. క్రైస్తవ నీతి ప్రకాశము, 'సత్యవేద సార సంగ్రహము' అనేవి పద్య కావ్యాలు, వీటిలో క్రీ.శ. 1845లో వెలువడిన 'యేసు నాయక శతకము' తెలుగు శతక వ్మాయంలో మొట్టమొదటి క్రైస్తవ శతకం. ప్రస్తుతం చౌదరి రాసిన కీర్తన వినిపించని చర్చి, క్రైస్తవుల ఇళ్లు లేవు. . 1933లో చౌదరి శతజయంతి ఉత్సవాలు ఆంధ్రా - ఒరిస్సాలో ఘనంగా నిర్వహించారు. పురుషోత్తమ చౌదరి స్వహస్తాలతో శ్రీకాకుళం చిన్న బజారులోని తెలుగు బాప్టిస్టు చర్చిని దాదాపు 150 ఏళ్ల క్రితం నిర్మించారు. ఆయన భార్య శ్రీకాకుళంలోనే మరణించారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి





**తట్టి అన్నారం కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి**

**విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నతంగా చదువుకోవాలి**

**పల్లవి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంబి రాజు**

**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒక విద్యార్థి - ఒక మొక్క కార్యక్రమం**

**తట్టి అన్నారం ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్లు బహూకరణ**



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 4 (శాసనసభ న్యూస్ ప్రతినిధి** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి అన్నారు. ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఒక విద్యార్థి - ఒక మొక్క అనే కార్యక్రమంలో భాగంగా బుధవారం పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని 16 వ వార్డు తట్టి అన్నారం పల్లవి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి పల్లవి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులతో కలి సి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...గ్రామాల్లో, ఖాళీ ప్రదేశాలతో పాటు ప్రతి ఇంటి ఆవరణలో ఆరు మొక్కలు విధిగా నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారం కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడలన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మొక్కలను విధిగా నాటి భవిష్యత్ తరాలకు కానుకగా అందించాలని కోరారు. మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం పల్లవి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.బి.రాజు మాట్లాడుతూ...నేటి బాలలే రేపటి పౌరులని, నవ సమాజం నిర్మితం కావాలంటే విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని ఆకాంక్షించారు. పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థులకు తమ కళాశాల యాజమాన్యం అన్ని విధాలా సహాయ,సహకారాలు అందిస్తుందని పల్లవి ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ రామ శేషగిరిరావు పేర్కొన్నారు. అనంతరం పల్లవి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు కంప్యూటర్లను, నోట్ పుస్తకాలను, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చామ సంపూర్ణ విజయశేకర్ రెడ్డి, పల్లవి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.బి రాజు, కళాశాల మేనేజ్మెంట్ రిప్రెజెంటేటిట్ ఎం.రాజేందర్ రెడ్డి, ఏవో అంబాల శ్రీధర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండల్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రూప్సింగ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సైదులు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ శ్రీనివాస్, హెచ్వోడి విశ్వ ప్రకాష్ బాబు, ఎన్ఎస్ఎస్ అధ్యాపక కో ఆర్డినేటర్లు, అధ్యాపకులు, విద్యార్థులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ







**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 4 శాసనసభ న్యూస్ ప్రతినిధి** పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం పని చేస్తుందని భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి సంబంధించిన ఆదిభట్ల మున్సిపాలిటీ, ఇబ్రహీంపట్నం మండలం, యాచారం మండలం, మాంచాల మండలాలకు సంబంధించినటువంటి షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఇబ్రహీంపట్నంలోని శాస్త్రా గార్డెన్స్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమ లక్ష్యంగా మా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడబిడ్డలకు వరంగా మారిందని అన్నారు. రైతుల పంట రుణమాఫీ ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని కొన్ని సాంకేతిక కారణాలతోనే కొంతమంది రైతులకు మాఫీ కాలేదని త్వరలో అది కూడా మాఫీ అయితుందని చెప్పారు. 354 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు 113 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అర్హులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆదిభట్ల, ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్లు మర్రి నిరంజన్ రెడ్డి, కప్పరి స్రవంతి వైస్ చైర్మన్ మంగ చైర్మన్ లు, కౌన్సిలర్ లు, యాచారం, మంచాల ఇబ్రహీంపట్నం మండలాల ఎమ్మార్వోలు తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల వైద్యాధికారులకు సమీక్ష సమావేశం





**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, సెప్టెంబర్ 4 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కేంద్ర కార్యాలయంలో జిల్లాలోని అన్ని పి.హెచ్.సి. వైద్యాధికారులకు సూపర్వైజర్లకు సీజనల్ వ్యాధుల పట్ల సమీక్ష బుధవారం సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ సీజన్లో నీటి ద్వారా దోమల ద్వారా మరియు గాలి ద్వారా కొన్ని వ్యాధులు వచ్చే అవకాశం ఉందని అందులో ప్రధానంగా ప్రస్తుతం దోమల ద్వారా డెంగు జ్వరాలు ఎక్కువగా వస్తున్నాయని మనం చూస్తూనే ఉన్నాం. కానీ వాస్తవానికి 2022లో 765 కేసులు 2023లో 543 కేసులు 2024లో ప్రస్తుతం 210 కేసులు మాత్రమే ఈ సంవత్సరం రావడం జరిగింది. మరి చాలావరకు పత్రికల ద్వారా కేసులు ఎక్కువగా వస్తున్నాయని చూస్తున్నాము. దీనికి స్పందనగా సిబ్బంది అందరూ కేసులు వచ్చిన వెంబడే మనం ముందు జాగ్రత్త చర్యలు చేయాలని సూచించారు. అందులో ఫీవర్ సర్వే తర్వాత లైన్ డిపార్ట్మెంట్స్ తో కలిసి పాగింగ్ చేయించడం పైరత్వం వంటివి స్ప్రే చేయించడం ఆయిల్ బాల్స్ ను వదలడం గాంబిసియ చేపల్ని వదలడం వంటి కార్యక్రమాలను చేస్తూ ప్రజలకు వీటి పట్ల అప్రమత్తంగా ఉండేటట్టు దోమలు పుట్టకుండా నిలువ నీటిని లేకుండా డ్రై డే ఫ్రైడే చేయవలెనని అదేవిధంగా కుట్టకుండా ఇంటి కిటికీలకు మెస్ అదేవిధంగా ధోమతెరలను వాడే విధంగా ప్రజల్ని చైతన్యం చేయాలని సూచించారు. అదేవిధంగా మాతాశిశు సంరక్షణ చర్యలలో అందరు గర్భవతుల నమోదు తో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు అయ్యేటట్టుగా చూడాలని పుట్టిన ప్రతి బిడ్డకి 100% వ్యాక్సినేషన్ చేయాలని సూచించారు. క్షయవాది కార్యక్రమంలో కొత్త కేసులు గుర్తించడమే కాకుండా చికిత్సతో పాటు వాళ్లకు అందవలసిన డబ్బులు సకాలంలో వచ్చేటట్టుగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారులు వైద్యాధికారులు మరియు క్షేత్ర సాయి సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించనున్న ఎమ్మెల్యే బాలు నాయక్.

**చందంపేట మండలంలో ఎమ్మెల్యే బాలు నాయక్ పర్యటన**



**దేవరకొండ, సెప్టెంబర్ 5 శాసనసభ న్యూస్ ప్రతినిధి** చందంపేట మండలంలొ గురువారం రోడ్డు నిర్మాణ పనులకు గురువారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 11.30గంటలకు హ్యాంక్యతండ గ్రామ పంచాయతీ పరిధిలో లెద్పతండ నుండి కొరట్ల వరకు రూ.2.25కోట్లతో నిర్మించనున్న రోడ్డు పనులకు శంఖుస్థాపన చేయనున్నఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. మధ్యాహ్నం 12గంటలకు కొరట్ల గ్రామ పంచాయతీ పరిధిలో కంబాలపల్లి పిడబ్ల్యుడి రోడ్డు నుండి కోరట్ల వరకు రూ.80లక్షలతో నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేయనున్నారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని తెలిపారు.

## సమయపాలన పాటించని డాక్టర్ల పై చర్యలు తీసుకోవాలి



**చింత పల్లి, సెప్టెంబర్ 04(శాసన సభ న్యూస్ ):** సమయం పాలన పాటించని వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని చింతపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు కూర్చొని బుధవారం నిరసన వ్యక్తం చేసిన బిజెపి నాయకులు. చింతపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సమయపాలన పాటించకుండా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని చింతపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక కేంద్రం ముందు బిజెపి నాయకులు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చనమోని రాములు మాట్లాడుతూ మండలంలోని వివిధ ప్రాంతాల నుండి వైద్యం కోసం ఆసుపత్రికి రోగులకు వస్తె వైద్యులు అందుబాటులో ఉండటం లేదన్నారు. ప్రతినిత్యం వైద్య సిబ్బంది ఉదయం 11 గంటలు దాటిన తర్వాత ఆసుపత్రికు వస్తున్నారని, సాయంత్రం మూడు గంటల వరకే ఇంటి బాట పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు గంటల దాటితే డాక్టర్ కానీ నర్సులు కానీ అందుబాటులో ఆస్పత్రి ఉండడం లేదన్నారు. పేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించే స్తోమత లేని పేద ప్రజల కోసం ప్రభుత్వ వైద్యశాలలు నిర్మిస్తే వేలకు వేలు జీతాలు తీసుకుంటూ ఉదయం 11 దాటితే కానీ డ్యూటీకి రాని డాక్టర్లు నర్సులు కేవలం ఒకటీ రెండు గంటలు టైం పాస్ ఉద్యోగం చేసి వెళ్తున్నారు. మండల కేంద్రంలో 24 గంటలు పని చేయాల్సిన ఆసుపత్రికి పట్టుమని ఎనిమిది గంటలు కూడా పనిచేయడం లేదన్నారు. సిబ్బంది కొరత ఉందన్న సాకుతో విధులు నిర్వహించాల్సిన సిబ్బంది తమ ఇష్టానుసారంగా వివరిస్తున్నారని అన్నారు. విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మండల వైద్యాధికారి శ్రీదేవితోపాటు సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమంలో ఇస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ %ాదీజ% జిల్లా కార్యదర్శి వెన్నం శేఖర్ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్ బీజేవైఎం మండల అధ్యక్షులు కుందేళ్ళ శ్రీశైలం ప్రధాన కార్యదర్శి గజ్జె అభినవ్ మొగిలమోని మల్లేష్ శివర్ల నగేష్ తదితరులు పాల్గొన్నారు

## కలకొండ అంజయ్య మృతి బాధాకరం

**నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



**దేవరకొండ సెప్టెంబర్ 4 శాసనసభ న్యూస్ ప్రతినిధి –:** దేవరకొండ మండలం ముదిగొండ గ్రామానికీ చెందిన డాక్టర్ కలకొండ అంజయ్య మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం ముదిగొండ గ్రామంలో అంజయ్య మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అంజయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అంజలి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు %ఒఎచీ% రెడ్డి,జైహింద్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## కలకొండ అంజయ్య గారి భౌతిక కాయాన్ని నివాళులర్పించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్



**దేవరకొండ సెప్టెంబర్ 4 శాసనసభ న్యూస్ ప్రతినిధి –:** దేవరకొండ మండలంలోని ఉమ్మడి ముదిగొండ గ్రామానికి చెందిన %=వీూ% కలకొండ అంజయ్య గుండె పోటుతో మృతి చెందిన విషయం తెలుసుకొని నేడు వారి స్వగృహంలో కలకొండ అంజయ్య భౌతిక కాయాన్ని నివాళులర్పించి,బాధిత కుటుంబానికి పరామర్శించి,భరోసా కల్పించి,తన ప్రగాఢ సానుభూతి తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వారితో పాటు మాజీ ఎంపీటీసీ జీవన్ రెడ్డి, చెన్నయ్య,మాజి సర్పంచ్ సత్యం, నార్య నాయక్, కొట్య నాయక్,జగన్ %ఖీూ%, మాజీ సర్పంచ్ జగన్, కొర్ర రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ సెప్టెంబర్ 4 శాసనసభ న్యూస్ ప్రతినిధి –: దేవరకొండ నియోజక వర్గంలోని మండలాలలో మరియు గ్రామలలో పెండింగ్ లో ఉన్న భూ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు నేడు దేవరకొండ పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో రెవెన్యూ శాఖ,పోలీస్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోర్టు పెండింగ్ లో ఉన్న భూ సమస్యలు తప్ప మిగతా భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ౣనియోజక వర్గంలో ఉన్న పెండింగ్ వ్యవసాయ మరియు వ్యవసాయేతర భూ సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మండల, గ్రామాల వారీగా ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి సమగ్ర సర్వే చేపట్టి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, కమీషనర్ భాస్కర్ రెడ్డి, %ఋశ్రా% గిరిబాబు,%=ఋా% శ్రీరాములు, తహసీల్దార్



సంతోష్ కిరణ్, కౌన్సిలర్లు సైదులు,కొండ్ర మల్లీశ్వరి శ్రీశైలం యాదవ్, %ూూజం% చైర్మన్ శ్రీశైలం యాదవ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్దన్ రెడ్డి,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య,సతీష్ రెడ్డి,ప్రదీప్,గాజుల మురళి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేసిన శాసన సభ్యులు బాలు నాయక్

**దేవరకొండ సెప్టెంబర్ 4 శాసనసభ న్యూస్ ప్రతినిధి –:** చందంపేట మండలంలోని పోలేపల్లి మానావత్ తండా గ్రామానికి చెందిన రమావత్ సేవ్య కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 60,000 వేల రూపాయల విలువ గల చెక్కును దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే గారి నివాసం వద్ద రమావత్ సేవ్య నాయక్ కి చెక్కును అందజేసిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మంజుల మోతిలాల్,మాజి ఉప సర్పంచ్ రమేష్,యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,యువజన విభాగ మండల అధ్యక్షులు సాయి రాథోడ్,నాయకులు సంజీవ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఖాళీలోద్దీన్ భౌతిక కాయాన్ని నివాళులర్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**దేవరకొండ సెప్టెంబర్ 4 శాసనసభ న్యూస్ ప్రతినిధి –:** దేవరకొండ పట్టణ పరిధిలోని 19వ వార్డులోని %దీచీ=% కాలనికి చెందిన రిటైర్డ్ %వీజుూ% ఖాళీలోద్దీన్ నిన్న రాత్రి మరణించిన విషయం తెలుసుకొని నేడు వారి స్వగృహంలో ఖాళీలోద్దీన్ భౌతిక కాయాన్ని నివాళులర్పించి,బాధిత కుటుంబాన్ని పరామర్శించి,భరోసా కల్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వారితో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యూనిస్, కౌన్సిలర్లు రైస్, సైదులు అభిదాలి,జగన్ నాయక్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణనాథులను పూజించాలి

**రంగులతో తయారు చేసిన విగ్రహాలతో పర్యావరణానికి ముప్పు**

**దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**




**దేవరకొండ సెప్టెంబర్ 4 శాసనసభ న్యూస్ ప్రతినిధి –:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా గణపతి ఉత్సవాలను పురస్కరించుకొని నేడు దేవరకొండ పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై,మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాలతో పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతున్నదన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి గణనాథులను ప్రతిష్ఠించి పూజించాలని ఎమ్మెల్యే బాలు నాయక్ పిలుపు నిచ్చారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ ఫారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను నిమజ్జనం చేస్తే పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, కమీషనర్ భాస్కర్ రెడ్డి, %ఋశ్రా% గిరిబాబు,%=ఋా% శ్రీరాములు, తహసీల్దార్ సంతోష్ కిరణ్, కౌన్సిలర్లు సైదులు,కొండ్ర మల్లీశ్వరి శ్రీశైలం యాదవ్, %ూూజం% చైర్మన్ శ్రీశైలం యాదవ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్దన్ రెడ్డి,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య,సతీష్ రెడ్డి,ప్రదీప్,గాజుల మురళి,మున్సిపల్ సిబ్బది తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రాకు ఫిర్యాదు చేస్తామంటూ బెదిరించి వసూళ్లకు పాల్పడితే జైలుశిక్ష

**హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ హెచ్చరిక**

**హైదరాబాద్ :** హైడ్రాకు ఫిర్యాదు చేస్తామంటూ బెదిరించి వసూళ్లకు పాల్పడితే జైలు జీవితం తప్పదని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ హెచ్చరించారు. కొద్ది రోజులుగా ట్రై సిటీ పరిధిలో హైడ్రా విభాగం అక్రమ నిర్మాణాల తొలగింపులు చేపడుతున్న నేపథ్యంలో కొద్దిమంది సామాజిక కార్యకర్తల ముసుగులో అక్రమాలకు పాల్పడుతున్నారు. బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్ పరిధిలో లేదా వాటి పరిసరాల్లో నిర్మాణం చేపడుతున్న బిల్డర్ల ను ఇది అక్రమ నిర్మాణమని, బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్ పరిధిలో నిర్మిస్తున్నారని హైడ్రాకు ఫిర్యాదు చేస్తామని బెదిరిస్తున్నారు.అలాగే అధికారులతో ఉన్న ఫొటోలు చూపించి హైడ్రా విభాగంలోని ఉన్నతాధికారులతో తమకు పరిచయాలు ఉన్నాయని, మీకు ఎలాంటి సమస్య రాకుండా



చేస్తామని ఇందుకోసం కొంత డబ్బు ముట్టజెప్పాలని ఒత్తిడి చేస్తున్నారని చెప్పారు. హైడ్రాకు ఫిర్యాదు చేస్తామని కొంతమంది వ్యక్తులు, సంస్థలు, బిల్డర్లను, బహుళ అంతస్తులు, వ్యక్తిగత గృహాల్లో నివాసం ఉంటున్న వారి వద్ద ఇలాంటి బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.ఎవరైనా ఇలాంటి బెదిరింపులకు పాల్పడినా ఇతర ప్రభుత్వ విభాగలైన రెవ్యూ, మున్సిపల్, నీటి పారుదల విభాగాల్లో ఇలా ఒత్తిడి చేస్తే ప్రజలు, బిల్డర్లు తక్షణమే స్థానిక పోలీస్ స్టేషన్‌లో గాని ఎస్పీ, సీపీకి గాని లేదా హైడ్రా కమిషనర్, ఏసీబీకి ఫిర్యాదు చేయాలన్నారు. ఈ విభాగాన్ని నీరు గార్చాలని చూసినా, తప్పుదోవ పట్టించే విధంగా ప్రయత్నించినా అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కళ్యాణ లక్ష్మి పథకం పేదలకు ఒక వరం లాంటిది

**ఎమ్మెల్యే నేనావత్ నాయక్**



**దేవరకొండ సెప్టెంబర్ 4 శాసనసభ న్యూస్ ప్రతినిధి –:** దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే అధికారిక క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై,అర్హులైన 37 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి%ఁ%షాది ముబారక్ చెక్కులను అందజేసిన దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న 6గ్యారెంటీ పథకాలు పేదలకు మరింత సహాయం చేకూరుతుందని అన్నారు. రాబోయే రోజుల్లో పేదవాళ్ళకు మరింత సహకారం అందించేలా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిరుపేద వాళ్లకు అభివృద్ధి దిశగా కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ శ్రీనివాస్ రావు,గుడి పల్లి తహసీల్దార్,మండల పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్దన్ రెడ్డి,మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,సత్యం రెడ్డి,సత్య నారాయణ,పలువురు గ్రామ నాయకులు,ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదతరులు పాల్గొన్నారు.

# నా ఊపిరి ఉన్నంతవరకు సిద్దిపేట అభివృద్ధి కోసం కృషి చేస్తా

**మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

**సిద్దిపేట :** సిద్దిపేటను ఓర్వలేక ఇక్కడి అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారు 150 కోట్ల వెటర్నరీ కాలేజీని గద్దలా ముఖ్యమంత్రి కొడంగల్‌కు తన్నుకు పోయాడు. తీసుక పోయిన వెటర్నరీ కళాశాలను సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు తీసుకరావాలి అసెంబ్లీలో కొట్లాడి సిద్దిపేట అభివృద్ధిని కొనసాగిస్తా. సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం ఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు.ఈ సందర్భంగా 190 మంది లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్బంగా హరీష్ రావు మాట్లాడుతూ. సీఎం రేవంత్ కు వ్యంగ్యం తప్ప. పరిపాలన వ్యవహారం లేదుకాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పక్షాల మీద దాడులు, కక్ష సాధింపులు.. హామీలు అమలు లేదు పరిపాలన పై పట్టి లేదు అరచేతిలో వైకుంఠం చూపించి అధికారం లోకి పాలన ఆగం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అపదలో పార్టీ పక్షాన అదుకునేందుకు పోతే ఎమ్మెల్యే ల పై కాంగ్రెస్ పార్టీ దాడులకు పాల్పడ్డారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారు పాలు నీళ్ల ప్రజలే తెలుస్తారు రైతు రుణ మాఫీ సగం చేసి చేతి ముడుచుకున్నాడు. వాన కాలం ఐపోతుంది రైతు బందు లేదు... అవ్వా తాత లకు, వికలాంగుల కు పెన్షన్ ఇవ్వక అగం చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం. ప్రజలు కష్టాల్లో, ఆపదల్లో ప్రైవేట్ హాస్పిటల్లో



ఖరీదైన వైద్యం పొందితే కొంత మొత్తాన్ని ఉడతాభక్తిగా సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం చేసేవాళ్లం. ఇందుకు తమ వంతు కృషి చేసిన స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులకు అభినందనలు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో, కేసీఆర్ నాయకత్వంలో సిద్దిపేటను తెలంగాణాలోనే బెస్ట్ నియోజకవర్గంగా మీ అందరి సహకారంతో అభివృద్ధి చేసుకున్నాం. కాని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 9 నెలల కాలంలో అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. కేసీఆర్ గారి ఆశీర్వాదంతో రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా సిద్దిపేట తీర్చిదిద్దుకున్నాం. 10ఏళ్లలో సిద్దిపేట రూపురేఖలు మార్చుకున్నాము. సిద్దిపేటలో అనేక విద్యాలయాలు తెచ్చుకున్నాం. సిద్దిపేటకు మెడికల్ కాలేజ్, మహిళా డిగ్రీ కళాశాల, వెటర్నరీ కాలేజీలను తెచ్చుకున్నాం. సిద్దిపేటలో విద్యార్థులకు అన్ని రకాల చదువులు అందాలనే ఉద్దేశంతో సిద్దిపేటకు అనేక విద్యాలయాలు తేవడం జరిగింది.

## నేడే చందంపేట మండలంలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పర్యటన



**దేవరకొండ సెప్టెంబర్ 5 శాసనసభ న్యూస్ ప్రతినిధి –:** చందంపేట మండలంలో ఉదయం 11.30గంటలకు హ్యాంక్యతండ గ్రామ పంచాయతీ పరిధిలో లెద్వతండ నుండి కొరట్ల వరకు రూ.2.25కోట్లతో నిర్మించనున్న రోడ్డు పనులకు శంఖుస్థాపన చేయనున్నారు.ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మధ్యాహ్నం 12గంటలకు కొరట్ల గ్రామ పంచాయతీ పరిధిలో కంబాలపల్లి రోడ్డు నుండి కోరట్ల వరకు రూ.80లక్షలతో నిర్మించనున్న రోడ్డు పనులకు శంఖుస్థాపన చేయనున్నారు.ల కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు.

## అమెరికాలో ప్రమాదం, నలుగురు హైదరాబాదీలు మృతి

**హైదరాబాద్ :** అమెరికాలోని టెక్సాస్‌లో 5 వాహనాలు ఒకదానికొకటి ఢీకొన్న ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు హైదరాబాదీలతో సహా నలుగురు భారతీయులు మరణించారు. అందరూ ఒకే వాహనంలో భారతీయ కార్‌పూలింగ్ యాప్ ద్వారా అర్కాన్సాస్‌లోని బెంటన్‌విల్లేకు ప్రయాణిస్తున్నారు. మృతులను హైదరాబాద్‌కు ఆర్యన్ రఘునాథ్ ఓరంపాటి, ఫరూక్ షేక్, లోకేష్ పాలచర్ల, తమిళనాడుకు చెందిన దర్శిని వాసుదేవన్‌లుగా గుర్తించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.కొల్లిన్ కౌంటీ షెరీఫ్ కార్యాలయం వైట్ స్ట్రీట్ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది.. వేగంగా వచ్చిన ట్రక్ అదుపుతప్పి ఎస్‌యూవీ వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టింది. ఆ తర్వాత ట్రక్కు మరో నాలుగు వాహనాలను ఢీకొని డివైడర్‌ను ఢీకొట్టింది. అందరూ తేరుకునేలోపే వాహనం వాహనం మంటల్లో చిక్కుకుంది. నలుగురు భారతీయులు కారులో చిక్కుకున్నారు. మంటల కారణంగా నలుగురూ సజీవదహనమయ్యారు. కార్‌పూలింగ్ యాప్ ద్వారా స్థానిక పోలీసులు వారిని గుర్తించారు.హైదరాబాద్ నివాసి ఆర్యన్ రఘునాథ్ ఓరంపాటి అతని స్నేహితుడు ఫరూక్ షేక్‌తో కలిసి డల్లాస్‌లోని తమ బంధువు వద్దకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. కాగా, లోకేష్ తన భార్యను కలవడానికి బెంటన్‌విల్లేకు వెళ్తున్నాడు. ఇక తమిళనాడుకు చెందిన ధరిణి వాసుదేవన్ టెక్సాస్ యూనివర్సిటీలో ఎంఎస్ చదివిన తర్వాత అక్కడే పనిచేస్తున్నారు. ఆమె బెంటన్‌విల్లేలోని తన మామ వద్దకు వెళ్తున్నారు. ఈ నలుగురూ కార్‌పూలింగ్ యాప్ ద్వారా కనెక్ట్ అయిన తర్వాత అర్కాన్సాస్‌లోని బెంటన్‌విల్లేకు వెళుతుండగా ప్రమాదం జరిగింది.హైదరాబాద్‌లోని కూకట్‌పల్లికి చెందిన ఆర్యన్ ఓరంపాటి ఇటీవలే ఇంజినీరింగ్ పూర్తి చేసి అమెరికాకు వెళ్లాడు. అతని తండ్రి సుభాష్ చంద్రారెడ్డి హైదరాబాద్‌లో వ్యాపారవేత్త. హైదరాబాద్‌కు చెందిన ఫరూక్ షేక్ మాస్టర్స్ డిగ్రీ కోసం మూడేళ్ల క్రితం అమెరికా వెళ్లి బెంటన్‌విల్లేలో నివసిస్తున్నాడు.

# బిజినెస్

## ఆస్తులు విక్రయించేందుకు సహారాపై ఆంక్షల్లేవు

మదుపర్ల వద్ద నుంచి వసూలు చేసిన డబ్బులను తిరిగి ఇచ్చే నిమిత్తం, సెబీ- సహారా రిఫండ్ నిధికి రూ.10,000 కోట్ల మేర డిపాజిట్ చేసేందుకు సహారా గ్రూపు ఆస్తులను విక్రయించొచ్చని, ఇందుకు ఎటువంటి ఆంక్షలు లేవని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. మదుపర్ల వద్ద వసూలు చేసిన డబ్బును వసూలు చేసిన తేదీ నుంచి 15% వార్షిక వడ్డీతో మూడు నెలల్లోగా సెబీకి తిరిగి ఇచ్చేయాలని 2012 ఆగస్టు 31న సహారా గ్రూపు కంపెనీలైన ఎస్ఐఆర్ఈసీఎల్, ఎస్‌హెచ్ఐసీఎల్‌ను సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ ఆదేశాల ప్రకారం సహారా గ్రూపు ఇంకా డబ్బులు డిపాజిట్ చేయకపోవడంపై న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బేలా ఎం త్రివేదీలతో కూడిన ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. సహారా గ్రూపునకు ఆస్తులు విక్రయించేందుకు సరైన అవకాశాలు ఇవ్వలేదని, పైగా ఆస్తుల విక్రయంపై ఆంక్షలు ఉండటంతో కొనుగోలుదారుల




ఎవ్వరూ ముందుకు రాలేదని సహారా తరపు న్యాయవాది కపిల్ సిబాల్ సుప్రీంకోర్టుకు తెలిపారు. 'కోర్టు ఆదేశించిన రూ.25,000 కోట్లలో, మిగిలిన రూ.10,000 కోట్లను డిపాజిట్ చేసేందుకు ఆస్తుల విక్రయంపై సహారా గ్రూపు మీద ఎటువంటి ఆంక్షలు లేవు. అయితే.. నిర్దిష్ట సర్కిల్ రేటు కంటే తక్కువకు విక్రయించకూడదనే మేం చెప్పాం. ఒకవేళ సర్కిల్ రేటు కంటే తక్కువకు విక్రయించదలిస్తే, కోర్టు నుంచి ముందస్తు అనుమతులు తీసుకోవాల'ని సిబాల్‌కు ధర్మాసనం తెలిపింది. కోర్టు ఆదేశాలు ఇచ్చి పదేళ్లకు పైగానే అవుతోందని, ఇప్పటికీ సహారా గ్రూపు ఆ ఆదేశాలను పాటించలేదని గుర్తు చేసింది. 'సెబీ రూ.10000 కోట్లు అడుగుతోంది. ఆ మొత్తాన్ని మీరు డిపాజిట్ చేయాలి. ఆ డబ్బులు ఏవిధంగా జమ చేస్తారో మాకు ఒక నిర్దిష్ట ప్రణాళిక చెప్పాలి. పారదర్శక పద్ధతిలో ఈ ఆస్తుల విక్రయం జరగాలి. ఈ విక్రయ ప్రక్రియలో సెబీ కూడా పాల్గొనేలా చేస్తామ'ని ధర్మాసనం వివరించింది. ఆస్తుల విక్రయానికి సరైన అవకాశాలు ఇవ్వలేదని అనడం సరికాదని... కోర్టు తగినన్ని అవకాశాలను సహారా గ్రూపునకు ఇచ్చిందని స్పష్టం చేసింది.

### కార్ల మార్కెట్‌లో టాటా దూకుడు




కార్ల మార్కెట్ లో టాటా మోటార్స్ దూసుకుపోతుంది. సరికొత్త మోడళ్ల ను విడుదల చేస్తూ వినియోగదారులకు మరింత దగ్గర అవుతోంది. టాటా మోటార్స్ ఇటీవల కర్వ్ ఎలక్ట్రిక్ వెర్షన్ ను ఆవిష్కరించింది. దానికి కొనసాగింపుగా ఐసీఈ వెర్షన్ ను సెప్టెంబర్ 2న విడుదల చేసింది. పెట్రోలు, డీజిల్ వెర్షన్లను పరిచయం చేస్తూ తన కర్వ్ లైనప్ ను విస్తరించింది. మూడు ఇంజిన్లతో, అత్యాధునిక ఫీచర్లతో ఈ కారు ఎంతో ఆకట్టుకుంటోంది. కంపాక్ట్ ఎస్ యవీ విభాగంలో తీసుకువచ్చిన ఈ కారు ధర రూ.10 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. అయితే టాప్ వేరియంట్ ధర రూ.17.69 లక్షల (ఎక్స్ షోరూమ్ ధర ) వరకూ ఉంటుంది. టాటా కర్వ్ ఐసీఈ ప్రత్యేకతలు, ఇతర వివరాలు తెలుసుకుందాం. టాటా కర్వ్ ఐసీఈ కారుకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. స్మార్ట్, ప్యూర్, క్రియేటివ్, అకాంప్లిష్డ్ అనే నాలుగు ట్రిమ్ స్థాయిల్లో అందుబాటులో ఉంది. అలాగే గోల్డ్ ఎసెన్స్, ప్రిస్టైన్ వైట్, డేటోనా గ్రే, ఫ్లేమ్ రెడ్, ప్యూర్ గ్రే, ఒపెరా బ్లూ తదితర ఆరు ఆకర్షణీయమైన రంగుల్లో లభిస్తుంది. టాటా కర్వ్ ఐసీఈ, ఎలక్ట్రిక్ వాహనాలు రెండు టాటా అట్లాస్ ఫ్లాట్ ఫాంపై ఆధారపడి పనిచేస్తాయి. కొత్త కర్వ్ ఐసీఈ కోసం బుక్కింగ్ లను ప్రారంభించారు. కారు డెలివరీలు సెప్టెంబర్ 12 నుంచి ప్రారంభమవుతాయి. టాటా కర్వ్ ఈవీతో పోల్చితే ఐసీఈ మోడల్ కొంచెం భిన్నంగా ఉంటుంది. స్లోపింగ్, గుడ్‌బై యానిమేషన్‌తో రెండు చివర్లలో కనెక్ట్ చేసిన ఎల్ఈడీ డీఆర్ ఎల్ లు, వాలుగా ఉండే రూఫ్‌లైన్ వంటి ఆధునిక డిజైన్ ఏర్పాటు చేశారు. కర్వ్ ఇంజిన్ ను కూల్ చేసేందుకు ఫ్రంట్ గ్రిల్ ఏర్పాటు చేశారు.

### ఈ ఫ్రాంచైజీతో భారీగా ఆదాయం



యువత ఆలోచన మారుతోంది. ఉద్యోగం కంటే వ్యాపారం వైపు మొగ్గు చూపేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. అయితే మనలో చాలా మంది ఇప్పటికే వ్యాపారం అనగానే నష్టాలు వస్తాయన్న భయంతో ఉంటారు. కానీ సరైన ప్రణాళిక, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా వ్యాపారాలు ప్రారంభిస్తే భారీగా లాభాలు ఆర్జించవచ్చని నిపుణులు చెబుతున్నారు. యువత ఆలోచనలకు అనుగుణంగా పుట్టుకొచ్చినవే ఫ్రాంచైజీలు. ప్రస్తుతం మార్కెట్లో రకరకాల ఫ్రాంచైజీలు అందుబాటులో ఉన్నాయి. ఇప్పుడు ఈ ఫ్రాంచైజీల వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలు అన్న విధంగా సాగుతున్నాయి. పట్టణాలకే పరిమితం కాకుండా చిన్న చిన్న పట్టణాల్లో కూడా ఫ్రాంచైజీ మార్కెట్ బాగా విస్తరిస్తోంది. ఇలాంటి ఓ బెస్ట్ ఫ్రాంచైజీనే టీ ఫ్రాంచైజీ. ఇప్పుడు హైవేలపై, చిన్న చిన్న పట్టణాల్లో కూడా ఎక్కడ చూసినా టీ ఫ్రాంచైజీలు దర్శనమిస్తున్నాయి. మరి టీ ఫ్రాంచైజీలకు ఎంత పెట్టుబడి అవసరం ఉంటుంది.? లాభాలు ఎలా ఉంటాయో ఇప్పుడు తెలుసుకుందాం.. టీ బిజినెస్ స్టార్ట్ చేయాలనుకునే ముందు మంచి లొకేషన్‌ను గుర్తించాలి. కాలేజీలు, యువత ఎక్కువగా ఉండే చోట మీ టీ ఫ్రాంచైజీని సెలక్ట్ చేసుకోవాలి. అలాగే మీరున్న ప్రదేశంలో ఎలాంటి టీ ఫ్రాంచైజీలు ఉన్నాయి.? ఎలాంటి వాటికి ఎక్కువ స్కోప్ ఉండే అవకాశాలు ఉన్నాయి సెలక్ట్ చేసుకోవాలి. రెంట్ ఎక్కువైనా పర్లేదు కానీ మంచి ప్రైమ్ లొకేషన్‌లో ప్లాన్‌లో చేసుకోవాలి. దాదాపు అన్ని ఫ్రాంచైజీలు టీ తయారీకి అవసరమయ్యే అన్ని రకాల ప్రొడక్ట్స్ వారే అందిస్తారు. ఇక మీకు దగ్గర్లో ఏదైనా ఫ్రాంచైజీ ఉంటే అక్కడ ఏర్పాటు చేయకపోవడమే మంచిది. ఇక టీ ఫ్రాంచైజీతో సమానంగా స్నాక్స్, కూల్ డ్రింక్స్ వంటి వాటిని ఏర్పాటు చేసుకోవచ్చు. వీటితో వ్యాపారంలో లాభాలు మరింత పెరిగే అవకాశం ఉంటుంది.

## మార్కెట్లో బెస్ట్ ఎలక్ట్రిక్ స్కూటర్లు ఇవే..



టీవీఎస్ ఐక్యూబ్.. ప్రముఖ టీవీఎస్ ఐక్యూబ్ ఎలక్ట్రిక్ స్కూటర్ కు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఈ స్కూటర్ రూ. 1,85,373 నుంచి రూ. 94,999 (ఎక్స్-షోరూమ్)కు అందుబాటులో ఉంది. అలాగే 2.2 కేడబ్ల్యూహెచ్, 3.4 కేడబ్ల్యూహెచ్, 5.1 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్‌ల ఎంపికలలో లభిస్తోంది. ఒక్కసారి చార్జింగ్ తో 75 నుండి 150 కిలోమీటర్ల రేంజ్ ప్రయాణం చేయవచ్చు. టీఎఫ్ టీ స్క్రీన్, టీపీఎంఎస్ (టైర్ ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్), డిజిటల్ డాక్యుమెంట్ స్టోరేజ్, వాయిస్ అసిస్ట్ అలెక్సా స్కిల్‌సెట్ తదితర ఫీచర్లు ఉన్నాయి. ఓలా.. ఓలా నుంచి విడుదలైన ఎలక్ట్రిక్ స్కూటర్ల కు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. ఓలా ఎస్1 ఎక్స్, ప్రో తదితర వేరియంట్లను అనేక ప్రత్యేకతలతో రూపొందించారు. వీటి ధరలు రూ. 74,999 నుంచి రూ. 1.29 లక్షల (ఎక్స్-షోరూమ్)కు అందుబాటులో ఉన్నాయి. ఈ స్కూటర్లలో 2 కేడబ్ల్యూ, 3 కేడబ్ల్యూ, 4 కేడబ్ల్యూ బ్యాటరీలు ఏర్పాటు చేశారు. వేరియంట్ల వారికి వాటిని ఎంపిక చేసుకోవచ్చు. చార్జింగ్ విషయానికి వస్తే ఒక్కసారి చార్జింగ్ చేస్తే 95 నుంచి 195 కిలోమీటర్ల రేంజ్ ఉంటుంది. హీరో విడా.. హీరో విడా స్కూటర్ రూ.1.20 లక్షల నుంచి రూ.1.50 కు (ఎక్స్-షోరూమ్) అందుబాటులో ఉంది. దీనిలో వీ1 ప్లస్, వీ1 ప్రో వేరియంట్లు అందుబాటులో ఉన్నాయి. పూర్తి ఛార్జింగ్‌తో 100 నుంచి 110 కిలోమీటర్లు ప్రయాణించవచ్చు. వీటి గంటకు 80 కిలోమీటర్ల గరిష్ట వేగంతో పనిచేస్తాయి. వీటిలో పూర్తి డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్ ఏర్పాటు చేశారు. బిగాస్ ఆర్యూవీ 350.. మంచి ఎలక్ట్రిక్ స్కూటర్ కొనుగోలు చేయాలనుకునే వారికి బిగాస్ ఆర్యూవీ 350 మంచి ఎంపిక. ఈ స్కూటర్ రూ.1,09,999 నుంచి రూ. 1,34,999 (ఎక్స్-షోరూమ్)కు అందుబాటులో ఉంది. ఒక్కసారి చార్జింగ్ చేస్తే 90 నుంచి 120 కిలోమీటర్లు ప్రయాణం చేయవచ్చు. దీనిలో ఆర్యూవీ 350ఐ ఈఎక్స్, ఆర్యూవీ 350 ఈఎక్స్, ఆర్యూవీ 350 మ్యాక్స్ వేరియంట్ల లో గ్రే, ఆరెంజ్, పసుపు రంగులలో అందుబాటులో ఉన్నాయి.

### పాలసీదారులకు జీఎస్టీ కౌన్సిల్ గుడ్‌న్యూస్

భారతదేశంలో ఇటీవల కాలంలో వివిధ పాలసీలు తీసుకునే వారి సంఖ్య భారీగా పెరిగింది. అయితే పాలసీ చెల్లింపులపై జీఎస్టీ విధింపు పాలసీదారుల సంఖ్య తగ్గడానికి కారణం అవుతుందని నిపుణులు ఎప్పటి నుంచో చెబుతున్నారు. చాలా ఏళ్లుగా పాలసీ చెల్లింపుల పై జీఎస్టీ విధించే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోతరుతున్నారు. అయితే తాజాగా టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలకు చెల్లించే ప్రీమియంలపై జీఎస్టీని తొలగించడంపై త్వరలో జరగనున్న వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) కౌన్సిల్ సమావేశంలో చర్చించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. బీమా ప్రీమియంలపై 18 శాతం ఉన్న జీఎస్టీని తొలగించడం లేదా జీఎస్టీ భారాన్ని తగ్గించడం వంటివి చేయాలని కోరుతున్నారు. ఇటీవల కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో సహా వివిధ రాజకీయ నాయకులు పన్నును వెనక్కి తీసుకోవాలని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు. ఈ నేపథ్యంలో ఈ విధానంపై చర్చించే అవకాశం ఉందని చెబుతున్నారు. సెప్టెంబరు 9న జీఎస్టీ కౌన్సిల్ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో రేట్ల హేతుబద్ధీకరణ, టీడీఆర్‌పై పన్ను వంటి సమస్యలను పరిష్కరించే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ మీటింగ్‌లోనే టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్‌కి చెల్లించే ప్రీమియంలపై జీఎస్టీను తొలగించాలనే ప్రతిపాదన పెట్టే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. అయితే టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీలు అత్యంత ప్రజాదరణ పొందిన జీవిత బీమా పాలసీలుగా ఉన్నాయి. . కాబట్టి ఇవి తక్కువ ఖర్చుతో కూడుకున్నవి. అయితే టర్మ్ ఇన్సూరెన్స్ ప్రీమియంలకు జీఎస్టీను జోడించడం వల్ల అధిక ప్రీమియం చెల్లింపులకు కారణం కావడంతో ఎక్కువ మంది ఈ పాలసీలను తీసుకునేందుకు ముందుకు రావడం లేదు.

# స్పోర్ట్స్

## పాకిస్తాన్‌కి దిమ్మ తిరిగే షాక్?

పాకిస్తాన్ క్రికెట్ టీం అంటే ఒకప్పుడు వరల్డ్ ఛాంపియన్గా చూసేవారు. కానీ ఇప్పుడు ఆ జట్టు ఆట తీరు చూస్తూ ఉంటే సగటు క్రికెట్ ప్రేక్షకుడు జాలి పడుతున్నాడు అని చెప్పాలి.అంతలా ఆ జట్టు ఆట తీరు దారుణంగా మారిపోయింది. ఒకప్పుడు అగ్రశ్రేణి టీంగా కొనసాగుతూ పెద్ద పెద్ద టీమ్స్ కి గట్టి పోటీ ఇచ్చిన పాకిస్తాన్ ఇక ఇప్పుడు పసికూన జట్ల చేతుల్లో సైతం దారుణంగా ఓడిపోతుంది అని చెప్పాలి. దీంతో ఇక పాకిస్తాన్ జట్టు అటు వరల్డ్ క్రికెట్లో పూర్వవైభవాన్ని కోల్పోతుంది అని ప్రపంచ క్రికెట్ ప్రేక్షకులు కూడా భావిస్తూ ఉన్నారు. అయితే ఈ ఏడాది జరిగిన వరల్డ్ కప్ లో ఏకంగా నెదర్లాండ్స్ చేతిలో ఓడిపోయి దారుణంగా విమర్శలు ఎదుర్కొన్న పాకిస్తాన్కు ఇటీవల మరో ఘోర పరాజయమ్ ఎదురైంది. ఏకంగా బంగ్లాదేశ్ జట్టు చేతుల్లో ఓడిపోయింది. అది కూడా వారి సొంత గడ్డమీద బంగ్లాదేశ్ లాంటి చిన్న టీం చేతిలో 10 వికెట్ల తేడాతో ఓడిపోయి తీవ్ర విమర్శలు ఎదుర్కొంది. అయితే ఈ రెండు జట్ల మధ్య రెండు మ్యాచ్ల టెస్ట్ సిరీస్ జరుగుతూ ఉండగా.. ఇక ఇటీవల రెండో టెస్ట్ మ్యాచ్ లోను బంగ్లాదేశ్ ఘన విజయాన్ని సాధించి చరిత్ర సృష్టించింది. ఇప్పటివరకు చరిత్రలో ఎన్నడూ లేని ఒక దారుణమైన ఓటమిని చవిచూసింది పాకిస్తాన్ జట్టు. ఎందుకంటే బంగ్లాదేశ్ జట్టు మరో దేశంలో ఆడి తొలిసారిగా ఆ జట్టును టెస్టుల్లో వైట్ వాష్ చేసేసింది. ఇక రెండు మ్యాచ్ల



టెస్ట్ సిరీస్ కు పాకిస్తాన్ కోల్పోయింది అన్న విషయం తెలిసిందే. బంగ్లాదేశ్ తో జరిగిన రెండో టెస్ట్ మ్యాచ్ లో రెండో ఇన్నింగ్స్ లో 185 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లా జట్టు కేవలం నాలుగు వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని చేదించింది. దీంతో అప్పటికే తొలి టెస్ట్ మ్యాచ్లో ఘనవిజయాన్ని సాధించిన బంగ్లాదేశ్ రెండో టెస్ట్ మ్యాచ్ లో కూడా పాకిస్తాన్ ను ఓడించి ఇక సిరీస్ ను వైట్ వాష్ చేసేసింది. రెండో టెస్ట్ మ్యాచ్ లో ఇరు జట్ల స్కోరు చూసుకుంటే.. పాకిస్తాన్ 274 & 179.. బంగ్లా 262 & 185పరుగులు చేశాయి.

## ఎంపైర్‌గా మారబోతున్న ధోనీ ?

మహేంద్రసింగ్ ధోని గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ప్రపంచ క్రికెట్ లోనే అత్యుత్తమ కెప్టెన్ గా రికార్డును నమోదు చేసుకున్నాడు. భారత జట్టును మూడు ఫార్మాట్ల నుంచి నంబర్ వన్ గా నిలబెట్టి తన సత్తాను చాటుకున్నాడు. మూడు ఫార్మాట్లలో భారత జట్టుకు మూడుసార్లు ఐసీసీ ట్రోఫీలను అందించిన కెప్టెన్ గా నిలిచాడు. మిస్టర్ కూల్ గా గుర్తింపు పొందిన ధోనిక్రికెట్ చరిత్రలో ఎన్నో అద్భుతమైన రికార్డులను నెలకొల్పాడు. అయితే ధోనిక్రికెట్ లో మంచి గుర్తింపుతో పాటు వేలకోట్ల రూపాయలను కూడా సంపాదించాడు. అంతర్జాతీయక్రికెట్ కు రిటైర్మెంట్ తీసుకొని దాదాపు నాలుగు సంవత్సరాలకు పైనే అవుతున్నప్పటికీ ధోని క్రేజ్ ఇప్పటికీ తగ్గలేదు. అంతర్జాతీయక్రికెట్ కు రిటైర్మెంట్ తీసుకున్నప్పటికీ ఐపీల్ లో ఆడుతూ యంగ్ ప్లేయర్లకు గట్టి పోటీని ఇస్తాడు. ఇదిలా ఉండగా.... ధోని ఐపిఎల్ కు గుడ్ బై చెబితే ఆ తర్వాత ఏం చేస్తాడు.... అతడి ప్లాన్ ఏంటి.... అనేది పెద్ద చర్చగా మిగిలిపోయింది. ఈ విషయంలో ప్రముఖ అంపైర్ అనిల్ చౌదరి చేసిన కొన్ని వాక్యాలు వైరల్ అవుతున్నాయి. ధోని కావాలనుకుంటే ఒక మంచి అంపైర్ అవుతాడని అనిల్ చేసిన కామెంట్స్ ప్రస్తుతం టాక్ ఆఫ్ ది నేషన్ గా మారుతున్నాయి. ధోని రివ్యూలకు ప్రతిసారి సానుకూల నిర్ణయాలు ఉండవు. ధోని అంచనాలు మాత్రం వాస్తవాలకు ఏ మాత్రం తీసుకొని విధంగా ఉంటాయి. ధోని తన చేతులతో టీ సింబల్ చూపించాడు అంటే స్టేడియంలో పెద్ద చర్చ జరుగుతోంది.





ధోనికి ఆట విషయంలో అద్భుతమైన అవగాహన ఉంటుంది. చాలా సందర్భాల్లో ఇతరులు అనవసరంగా అప్పీల్ చేయకుండా కూడా ధోని అడ్డుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ధోని ఏడు గంటల పాటు మైదానంలో ఉండడానికి రెడీ అంటే ఒక మంచి అంపైర్ అవుతాడు. ఈ విషయంలో ధోని ఏమైనా ఆలోచించి నిర్ణయం తీసుకుంటాడేమో చూడాలని అనిల్ కామెంట్స్ చేశాడు. ప్రస్తుతం ఈ కామెంట్స్ వైరల్ అవుతున్నాయి.

### పారిస్ పారాలింపిక్స్.. సరికొత్త రికార్డు సృష్టించిన భారత్ జట్టు!



పారిస్ పారాలింపిక్స్‌లో భారత క్రీడాకారులు తమ అద్భుత ప్రదర్శనతో సరికొత్త చరిత్ర సృష్టించారు. మంగళవారం భారత్ 5 పతకాలు సాధించడంతో పట్టికలో మొత్తం 20 పతకాలను చేర్చుకుంది. ఇది ఏదైనా ఒక పారాలింపిక్ క్రీడలలో దాని కొత్త రికార్డు. మంగళవారం దీప్తి జీవన్ జీ, శరద్ కుమార్, అజిత్ సింగ్, మరియప్పన్ తంగవెల్లు, సుందర్ సింగ్ గుర్జార్ భారత్‌కు పతకాలు సాధించిపెట్టారు. ఇంతకుముందు టోక్యో పారాలింపిక్ గేమ్స్ 2020లో భారత్ సరికొత్త రికార్డు సృష్టించింది. టోక్యోలో భారత జట్టు 19 పతకాలతో పునరాగమనం చేయగా.. పారిస్‌లో మాత్రం భారత జట్టు ఆ సంఖ్యను అధిగమించి 3 బంగారు పతకాలు, 7 రజత పతకాలు, 10 కాంస్య పతకాలతో సరికొత్త రికార్డు సృష్టించింది. మంగళవారం మహిళల 400 మీటర్ల రేసు (టీ20 కేటగిరీ)లో దీప్తి జివాన్‌జీ కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. దీప్తి 55.07 సెకన్లతో మూడో స్థానంలో నిలిచింది. ఆ తర్వాత పారా అథ్లెటిక్స్‌లోనే భారత్‌కు మరో నాలుగు పతకాలు వచ్చాయి. పురుషుల జావెలిన్ త్రో (ఎఫ్ 46 కేటగిరీ)లో అజిత్ సింగ్ 65.62 మీటర్లు విసిరి రజత పతకాన్ని గెలుచుకోగా, అతని సహచరుడు సుందర్ సింగ్ గుర్జార్ 64.96 మీటర్ల త్రోతో కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు. పురుషుల హైజంప్ (టీ63 కేటగిరీ) ఫైనల్లో టోక్యో పారాలింపిక్ గేమ్స్ కాంస్య పతక విజేత టి.శరద్ కుమార్ 1.88 మీటర్లు జంప్ చేసి రజత పతకాన్ని గెలుచుకోగా, మరియప్పన్ తంగవేలు 1.85 మీటర్లు దూకి కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు. పారిస్ పారాలింపిక్ గేమ్స్‌లో భారత్ పతకాల సంఖ్య మరింత పెరగవచ్చు. ఎందుకంటే టోక్యో గేమ్స్‌తో పోలిస్తే ఈసారి భారత్ మరో 3 విభాగాల్లో అథ్లెట్లను రంగంలోకి దించింది. 84 మంది పారా అథ్లెట్లతో పారిస్ పారాలింపిక్స్‌కు చేరిన భారత్‌కు చివరి రోజైన సెప్టెంబర్ 8వ తేదీ వరకు ఇంకా ఎన్నో పతకాలు సాధించే అవకాశం ఉంది. ఇప్పటి వరకు సాధించిన 20 పతకాల్లో భారత్‌కు పారా బ్యాడ్మింటన్‌లో 5, షూటింగ్‌లో 4, ఆర్చరీలో ఒక పతకం లభించింది.



# అఖిల్ దోబూచులాట ఇంకెన్నాళ్లు

ఏజెంట్ వచ్చి ఏడాది నాలుగు నెలలు గడిచిపోతున్నా అఖిల్ కొత్త సినిమా ఇప్పటిదాకా మొదలుకాలేదు. యువి క్రియేషన్స్ అనిల్ ని దర్శకుడిగా పరిచయం చేస్తూ ధీర అనే ఫాంటసీ మూవీని ప్లాన్ చేసుకున్నారు కానీ ఇప్పటిదాకా సెట్స్ పైకి వెళ్ళకపోవడం పలు అనుమానాలు లేవనెత్తింది. క్యాన్సిల్ కాకపోయినా బడ్జెట్ పరంగా ఉన్న కొన్ని ఇబ్బందులతో పాటు స్క్రిప్ట్ ని పక్కాగా తీర్చిదిద్దడంలో బాగా జాప్యం జరుగుతోందని ఇన్ సైడ్ టాక్. అయితే ముందు దీన్నే ప్రారంభించాలని అనుకున్నప్పటికీ అఖిల్ నిర్ణయాల్లో పలు కీలక మార్పులు జరుగుతున్నట్టు లేటెస్ట్ అప్డేట్. అదేంటో చూద్దాం. వినరో భాగ్యము విష్ణుకథతో మెప్పించిన దర్శకుడు మురలీకృష్ణ అబ్బూరు అన్నపూర్ణ టీమ్ కు ఒక కథ చెప్పి మెప్పించాడు. నాగార్జున, అమల, సుప్రియలకు బాగా నచ్చిందని గతంలోనే వార్త వచ్చింది. లెనిన్ టైటిల్ ని పరిశిలనలో పెట్టారు. ఇప్పుడీ లెనిన్ నే ముందు పూర్తి చేసి ఆ తర్వాత ధీర తాలూకు వ్యవహారం చూద్దామని ప్రాథమికంగా డిసైడయ్యారని తెలిసింది. అయితే అఖిల్ ధీర గెటప్ కోసం జుత్తు, గెడ్డం బాగా పెంచేశాడు. ఒకవేళ ఇక్కడ చెప్పిన వార్త నిజమే అయినా పక్షంలో ఇదే హెయిర్ స్టైల్ ని లెనిన్ కోసం వాడుకుంటారా అనేది సస్పెన్స్ గా మారింది. ఏదీ ఇప్పట్లో తేలేలా లేదు. ఏదిఏమైనా వీలైనంత త్వరగా అఖిల్ శుభవార్త చెప్పాలని అక్కినేని అభిమానులు కోరుకుంటున్నారు. ఒకపక్క నాగార్జున నచ్చితే చాలు స్పెషల్ రోల్స్ కి ఎస్ చెప్పేస్తున్నారు. కుబేర, కూలీ రెండూ అదే కోవలోకి వస్తాయి. బిగ్ బాస్ 8 మొదలవ్వడంతో దాని షూటింగ్ ఇప్పుడున్న బిజీ డైరీకి తోడయ్యింది. ఆయన ప్రాధాన్యతలు మారిపోతున్నాయి. నాగచైతన్య తండేల్ తప్ప వేరే ప్రపంచం గురించి పట్టించుకోవడం లేదు.



# దేవరలో కారంచేడు ఊచకోత ?

సెప్టెంబర్ 27 విడుదల కాబోతున్న దేవర పార్ట్ 1 తాలూకు ఎగ్జైట్ మెంట్ క్రమంగా పెరుగుతోంది. ఇప్పటిదాకా వచ్చిన రెండు పాటలు ఛార్ట్ బస్టర్స్ అయ్యాయి.రేపు వదలబోయే వీడియో సాంగ్ లో జూనియర్ ఎన్టీఆర్ స్టెప్పులు అభిమానులను కుదురుగా ఉండనివ్వవనే టాక్ ఇప్పటికే ఊపందుకుంది. భయపడినట్టు కాకుండా అనిరుద్ రవిచందర్ అంచనాలకు మించి అవుట్ పుట్ ఇవ్వబోతున్నట్టు క్లారిటీ వచ్చేయడంతో ఫ్యాన్స్ హమ్మయ్య అనుకుంటున్నారు. కథకు సంబంధించిన కీలక ఎపిసోడ్ ఒకటి నలభై సంవత్సరాల క్రితం జరిగిన ఒక ఊచకోత ఆధారంగా ఉంటుందనే లీక్ గట్టిగా జరుగుతోంది. ముందా ఘటనేంటో చూద్దాం. 1985లో ప్రకాశం జిల్లా కారంచేడు అనే గ్రామంలో ఆరుగురు దళితులు అతి కిరాతకంగా అగ్ర వర్ణాల చేతిలో హత్యకు గురయ్యారు. నీటిని వాడుకునే దగ్గర మొదలైన గొడవ చిలికి చిలికి గాలివానగా మారి ప్రాణాలు పోయేదాకా తీసుకొచ్చింది. ముగ్గురు మహిళలు మానభంగానికి గురయ్యారు. దీంతో కారంచేడు ఒక్కసారిగా భగ్గుమంది. అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా సెన్సేషనల్ టాపిక్ అయ్యింది. నక్సలైట్లు రంగంలోకి దిగి ఈ దుర్ఘటనకు కారణమైన ఒకరిద్దరికి మరణ శిక్ష విధించారని మీడియాలో వచ్చింది. రాజకీయంగానూ పెను దుమారం రేపిన ఈ వివాదం తెలుగుదేశం సర్కారుని ఇబ్బందుల్లో నెట్టింది. దేవరలో దీన్నే రిఫరెన్స్ గా తీసుకున్నారనే ప్రచారం జోరుగా ఉంది. ఇన్ సైడ్ టాక్ ప్రకారం దర్శకుడు కొరటాల శివ దీని గురించి పరిశోధన చేసిన మాట వాస్తవమే కానీ నేపథ్యం, హీరో విలన్ క్యారెక్టరైజేషన్ ఇవన్నీ ఊహకు అందని విధంగా, పూర్తిగా వేరుగా ఉంటాయని అంటున్నారు.

# అభిమానుల్ని ఆశ్చర్యపరచడమే ఇష్టం

సినిమాల్లో ప్రత్యేకంగా కనిపించడమే ఇష్టమంటోంది యువకథానాయిక అనన్యపాండే. 'లైగర్'తో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన ఈ భామ.. ప్రస్తుతం బాలీవుడ్‌లో వరుస చిత్రాలతో బిజీగా గడుపుతోంది. త్వరలో ఆమె నటించిన మొదటి వెబ్‌సిరీస్ 'కాల్ మీ బె', 'కంట్రోల్' సినిమాతో ఓటీటీ వేదికగా ప్రేక్షకులను పలకరించడానికి ముస్తాబవుతోంది. ఈ సందర్భంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అనన్య.. తన రాబోయే ప్రాజెక్టులు, ఎంచుకునే పాత్రల గురించి పంచుకున్న ఆసక్తిర సంగతులివీ.. ''విక్రమాదిత్య 'కంట్రోల్' స్క్రిప్ట్ నా దగ్గరికి తీసుకొచ్చినప్పుడు.. ఆయన ఈ కథపై చాలా కచ్చితంగా ఉన్నాడనిపించింది. నా కెరీర్ ప్రారంభంలోనే ఇలాంటి అద్భుతమైన దర్శకుడితో కలిసి పనిచేయడం గౌరవంగా భావిస్తున్నాను. ఈ సినిమా చిత్రీకరణ సమయంలో ఆయన నాకు నేర్పించిన విలువల్ని జీవితాంతం గుర్తుంచుకుంటాను. మునుపటి కంటే కొత్తగా సంభాషణలు, కథాంశం ఉండడంటంతో దీనికి అంగీకరించాను. మేము ఈ చిత్రం కోసం చాలా కష్టపడాల్సి వచ్చింది. షూటింగ్ ప్రారంభించడానికంటే ముందు రెండు మూడు నెలల పాటు ఈ ప్రాజెక్టు కోసం సన్నద్ధమయ్యాను. కానీ.. చిత్రీకరణ కంటే ప్రిపరేషన్‌కే ఎక్కువ సమయం తీసుకోవాల్సి వచ్చింది. 'కంట్రోల్' సినిమా షూటింగ్‌ను కేవలం 13రోజుల్లోనే పూర్తి చేశాను".'నలుగురు పురుషుల సరసన బిలియనీర్ ఫ్యాషన్ స్టార్.. బెల్లా చౌదరి అనే పాత్రలో కనిపించనున్నాను. ఈమె చాలా హైపర్ యాక్టివ్. మొదట్లో ఈ పాత్ర నాకు దగ్గరగా ఉందని అనిపించింది.





# శ్రీవిష్ణు చేస్తున్నది పెద్ద సాహసమే

ఓం భీమ్ బుష్ లాంటి మంచి విజయాన్ని ఖాతాలో వేసుకున్న శ్రీవిష్ణు త్వరలో స్వాగ్ గా రాబోతున్న సంగతి తెలిసిందే. అక్టోబర్ 4 విడుదల చేయబోతున్నట్టు పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధికారికంగా ప్రకటించింది.ఇక్కడ సాహసం అని ఎందుకు అనాల్సి వచ్చిందంటే సెప్టెంబర్ 27 దేవర పార్ట్ 1 వచ్చిన వారానికే స్వాగ్ రంగంలోకి దిగుతోంది. జూనియర్ ఎన్టీఆర్ మూవీ మీద ఏ స్థాయిలో అంచనాలు ఉన్నాయో తెలిసిందే. సినిమా మీద నమ్మకంతో నిర్మాతలు ఏకంగా అర్ధరాత్రి ప్రీమియర్లకు ప్రయత్నిస్తున్నారంటే ఏ రేంజ్ అవుట్ పుట్ వచ్చిందో అర్థం చేసుకోవచ్చు. హైప్ అలా ఉంది మరి. అలాంటప్పుడు వారం గ్యాప్ అనేది ఒక రకంగా రిస్కే. ఒకవేళ దేవరకు బ్లాక్ బస్టర్ టాక్ వస్తే కల్కి 2898 ఏడి లాగా కనీసం మూడు వారాల పాటు స్ట్రాంగ్ గా ఉంటుంది. థియేటర్లకు బలమైన ఫీడింగ్ లా నిలుస్తుంది. అలాంటప్పుడు స్వాగ్ కి స్క్రీన్లు సర్దుబాటు చేయడం కొంచెం ఇబ్బంది అవ్వొచ్చు. పైగా అటుపై అక్టోబర్ 11 ఇదే పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించిన గోపీచంద్ విశ్వం వచ్చేస్తోంది. ఈ కారణంగానే శ్రీవిష్ణు మూవీని త్వరగా తెచ్చే ఆలోచన చేసుండొచ్చు. రాజ రాజ చోర దర్శకుడు హసిత్ గోలి రూపొందించిన ఈ కామెడీ ఎంటర్ టైనర్ లో రీతూ వర్మ హీరోయిన్ గా నటిస్తోంది. ట్రైలర్ చూశాక అంచనాలైతే పెరిగాయి. ఒకటి రెండు కాదు ఏకంగా నాలుగు పాత్రలు పోషిస్తున్న శ్రీవిష్ణు గెటప్స్ పరంగా కూడా చాలా వైవిధ్యం చూపిస్తున్నాడు.

# గోపి శీను ఆశలన్నీ విశ్వం మీదే



వెటరన్ దర్శకుల్లో కంబ్యాక్ కావాలని అభిమానులు కోరుకుంటున్న వాళ్ళలో శ్రీను వైట్ల పేరు ముందుంది. ఒకప్పుడు దూకుడు, వెంకీ, ఆనందం లాంటి బ్లాక్ బస్టర్స్ తో రికార్డులు బద్దలు కొట్టిన ఈ ఎంటర్ టైనింగ్ డైరెక్టర్ గత కొన్నేళ్లుగా ఫామ్ కోల్పోయి ఇబ్బందులు పడుతున్నారు. మహేష్ బాబు ఆగడు నుంచి మొదలైన డౌన్ ఫాల్ అమర్ అక్బర్ ఆంటోనీ వరకు కొనసాగింది. కానీ ఈసారి లెక్క మారేలా కనిపిస్తోంది. గోపిచంద్ హీరోగా రూపొందుతున్న విశ్వం వచ్చే నెల అక్టోబర్ 11 విడుదల కానుంది. రెండు నిమిషాల టీజర్ లో వినోదాన్ని ఎక్కువగా జొప్పించి శీను వైట్ల ఉద్దేశాన్ని స్పష్టం చేశారు. ముఖ్యంగా ట్రెండ్ ఫాలో అవుతూ పెట్టిన జోకులు యూత్ కి కనెక్ట్ అయ్యేలా ఉంది. మా టైం వచ్చినప్పుడు కొడతాం, నాకు గీత ఆర్ట్స్ ఎన్టీఆర్ ఆర్ట్స్ తప్ప మార్షల్ ఆర్ట్స్ తెలియదు లాంటి డైలాగులు హిలేరియస్ గా ఉన్నాయి. నరేష్, ప్రగతి, వెన్నెల కిషోర్ పాత్రలను తీర్చిదిద్దిన విధానం, వెంకీ స్టైల్ లో డిజైన్ చేసిన ట్రైన్ ఎపిసోడ్ అంచనాలు రేపెలా ఉన్నాయి. యాక్షన్ టచ్ ఉంది కానీ ఆ కథకు సంబంధించిన కీలకమైన క్లూస్ ఇందులో ఇవ్వలేదు. ఇటీవలే డబుల్ ఇస్మార్ట్ డిజాస్టర్ తో షాక్ తిన్న హీరోయిన్ కావ్య థాపర్ కు సైతం దీని సక్సెస్ చాలా కీలకం. గోపీచంద్ కు బలమైన బ్లాక్ బస్టర్ పడి ఏళ్ళు గడిచిపోయాయి. ఫ్యాన్స్ తగ్గలేదు కానీ తన స్టామినాని సరిగా వాడుకునే కాంబోలు, దర్శకులు పడటం లేదు. విశ్వం ఆ లోటు తీరిస్తే సరి. రజనీకాంత్ వెట్టయన్ తప్ప దసరా బరిలో పెద్దగా చెప్పుకునే సినిమాలేవీ లేకపోవడంతో టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద దొరికిన గ్యాప్ ని కనక విశ్వం వాడుకుంటే హిట్టు ఖాతాలో వేసుకోవచ్చు.

PMR Publication,Thurkayamjal 4-136/12, 9100900918